

16వ పేజీలో...

## ప్రజా ప్రభుత్వం నెరవేరుతున్న పేదల సొంతింటి కల

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 18, ఆగష్టు 2025 16 పేజీలు


ప్రభుత్వం సిద్ధం చేస్తున్న కార్డులు

భూభారతి చట్టంలో కీలకంగానున్న భూధార్ కార్డులు

రాష్ట్రంలో పైరేట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాలు ఎంపిక

లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ మొదటి విడతలో 60 మంది శిక్షణ పూర్తి

నేటి నుండి రెండో విడత సర్వేయర్లకు శిక్షణ ప్రారంభం

శిక్షణ రాత పరీక్ష ఇంటర్వ్యూ తర్వాత ఎంపిక

ప్రతి గ్రామంలో భూ సర్వే చేయనున్న సర్వేయర్లు



2 లో..

# రైతులకు.. భూదార్ కార్డులు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ భూములలో రైతు పడుతున్న ఇబ్బందులు గుర్తించి భూ భారతి చట్టం ఏర్పాటు చేయడంతో పాటు,రైతుకు భూధార్ కార్డును భూ పట్టాదార్ రైతులకు ఇవ్వడానికి సిద్ధమైంది.గత ప్రభుత్వం ధరణి ఏర్పాటు చేయగా రైతులు వ్యవసాయ భూములలో అనేక సమస్యలు రాగా సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షల సంఖ్యలో ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి ధరణి వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేయగా అందులో భాగంగానే నూతన సర్వేయర్లను శిక్షణ ఇవ్వడంతో పాటు రాత పరీక్ష ఇంటర్వ్యూలో చేసి నూతనంగా నియమించుకొని ప్రతి రైతుకు భూదారి కార్డులను ఇవ్వడానికి సిద్ధమైంది.అందులో భాగంగానే రాష్ట్రంలో కొన్ని గ్రామాలను పై లేట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో భాగంగానే భూములు సర్వే చేయడానికి మొదటి విడతలో సర్వేయర్ల శిక్షణ ఇచ్చింది అంతేకాకుండా రెండో విడతలో నేటి నుండి సర్వేయర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.

జిల్లాలో రెండో విడత శిక్షణఈనెల 18 నుంచి అక్టోబర్ 22 వరకు ఎంపిక చేసి123 మంది లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. భూభారతి చట్టాన్ని ప్రభుత్వం పకడ్బందీగా చేపడుతున్న నేపథ్యంలో సర్వేయర్లు తక్కుగా ఉండటంతో లైసెన్స్ సర్వేయర్లను నియమించేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లావ్యాప్తంగామొదటి విడతలో 156 మందికి పైగా నూతన సర్వేయర్లను శిక్షణ ఇచ్చి రాత పరీక్ష నిర్వహించగా 60మంది అర్హత సాధించారు. వీరికి త్వరలోనేలైసెన్స్ సర్వేయర్లుగా అవకాశం కల్పించనున్నారు.. ప్రస్తుతం రెండో విడతలో 123 మందికి శిణ ఇవ్వనున్నారు. అనంతరం వీరికి పరీక్షలు నిహ్వించి మండలాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. రెండో విడతలో



2 లో..

# కాంగ్రెస్ వచ్చాక ఎడారిలా మానేరు

ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

ఎంపిటిసి, జెడ్పి టీసి అన్ని స్థానాలను మనమే గెలుస్తాం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

గత పదేండ్ల కాలంలో సిరిసిల్ల మానేరు మండుటెండల్లో నిండుగ పారేది, కాంగ్రెస్ వచ్చాక ఎడారి లా మార్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు.సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు, బూత్ కమిటీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరై పార్టీ శ్రేణులకు రాబోవు ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పోలీసు కేసులు పెట్టడం, జైలుకు పంపడం అన్న విధంగా మారిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో



16వ పేజీలో...

# అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా పాలన : రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగుతుందని రామ గుండం ఎమ్మెల్యే అన్నారు. గోదావరిఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రామగుండం కార్పొ రేషన్‌కు చెందిన 111 మంది లబ్ధిదారులకు మంజూరైన

# రైతులకు భూదార్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి..)

సైతం ఈనెల 18 నుంచిఅక్టోబర్ 22 వరకు శిక్షణ ఇస్తారు. అక్టోబర్ 26థియరీ పరీక్షలు, 23 నుంచి 25 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి రాత పరీక్ష ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసిన అనంతరం మండలంలోని ప్రతి గ్రామంలో ఈ సర్వేయర్లతో వ్యవసాయ భూములు సర్వేలు చేయించి భూధార్ కార్డులను పకడ్బందీగా రైతాంగానికి ఇవ్వనున్నారు. దీంతో రాష్ట్రంలో వ్యవసాయ భూముల సమస్యలు పరిష్కారం అవడానికి అవకాశం ఎంతగానో ఉందిరెండో విడతలో లైసెన్స్డ్ సర్వేయర్లకు శిక్షణ కల్పిస్తున్నాం. మొదటి విడతలో 60 మంది అర్హత సాధించారు. వారికి మండలాల్లోపోస్టింగ్లు ఇవ్వడం జరుగుతుంది. రెండో విడతలో 123 మందికి శిణ ఇచ్చి అనంతరం వారికి సైతం పరీక్షలు, నిర్వహించి ఎంపికైన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించడం తర్వాఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. దీంతో భూ సమస్యలు పరిష్కారం కానున్నాయి.

# కాంగ్రెస్ వచ్చాక ఎడారిలా మానేరు

(మొదటి పేజీ తరువాయి..)

సాయి రెడ్డి అనే వ్యక్తి ఇంటి ముందు గోడ కట్టి అతడు ఆత్మహత్య చేసుకునే వరకు పరిస్థితి తెచ్చింది ప్రభుత్వమని పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా అమలు చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ పాలనలో రెండు లక్షల కోట్లు అప్పు మాత్రమే చేసిందని ప్రకటించిందని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎనిమిది లక్షల కోట్లు అప్పులు చేశామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజా క్షేత్రంలో ఇప్పటికీ కేసీఆర్ పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని కెసిఆర్ కు మళ్లీ ఓటు వేసేందుకు ఎదురుచూస్తున్నారని కేటీఆర్ తెలిపారు. నాయకులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేయాల్సిన సమయం ఇది, ఎక్కడికి అక్కడ తమ పరిధిలో ఉన్న సమస్యలపై పోరాటం చేయండని పిలుపునిచ్చారు. పల్లెల్లో వీధి దీపాలు వెలగడం లేదని సానిటేషన్ జరగడం లేదని తదితర సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదియాలన్నారు. యూరియా కొరతతో కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే ముఖం లేకుండా పోయిందనిమన హయాంలో పదేళ్లపాటు అందరికీ మంచి చేశాం తప్ప ఎవరికి చెడు చేసే అలవాటు మనకు లేదని ఎవరైనా మన జోలికి వస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైకు పడితే హామీల అమలుపై మాట్లాడమంటే, బూతులు మాత్రమే మాట్లాడుతున్నాడని42 శాతం కాంట్రాక్టు పనులు బీసీలకు ఇస్తామన్నాడు, బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తా అన్నాడు అది కూడా చేయలేదని విమర్శించారు. సిరిసిల్ల వస్త్ర వ్యాపారుల విద్యుత్ బిల్లుల సబ్సిడీ ద్వారా చెల్లించాలని ప్రభుత్వం పైన ఒత్తిడి చేయండని పేర్కొన్నారు. రాబోవు ఎలక్షన్లకు అందరం సిద్ధంగా ఉండాలనిఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలు అన్నింటిలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందన్నారు. గ్రామాలు మండలాల వారిగా ఇన్చార్జీలను నియమిస్తామని ప్రజల వద్దకు వెళ్ళండి కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న వ్యతిరేకతను వీడియోలుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టులు చేయలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీరంతా నాకోసం పని చేశారు రాబోవు మున్సిపల్ ఎన్నికలలో నేను మీ విజయం కోసం పనిచేస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తదితరులు పాల్గొన్నారు



# కోటగుళ్లలో జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల పూజలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి, వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# రైతులకు భీమా.. కొండంత ధీమా..

**- రైతు కుటుంబాలకు ఆర్థిక ఆసరా**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రైతు అకాలమరణం సంభవించినప్పుడు రైతుబీమా పథకం ద్వారా ప్రభుత్వం రైతుల కుటుంబాలకు ఆర్థికసహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహజ లేదా ప్రమాదవశాత్తు మరణాలకు జీవితబీమా కవరేజీని అందించడం ద్వారా మరణించిన రైతుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని, ఏకారణంతోనైనా రైతు చనిపోతే, నామినీకి ఎల్ఐసీ నుంచి 10రోజుల్లోగా 5లక్షలబీమా పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఒక్కో రైతు కోసం ప్రభుత్వ మే 2,271 రూపాయలను ప్రీమియంగా చెల్లించి, 5లక్షల రూపాయలను బీమాగా అందిస్తోందన్నారు. జనగామ జిల్లాలో 198072 మంది రైతులు పాసుపుస్తకాలు కలిగివున్నారని, రైతుభీమా పథకం క్రింద 127418 మంది రైతులు రిజిస్టర్ అయ్యారని



కలెక్టర్

పేర్కొన్నారు. కొత్తగా 7,240మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాగా, అందులో 4194 మంది రైతుభీమా క్రింద నమోదు చేసుకున్నారని, ఇది వరకు భీమాకోసం నమోదు చేసుకున్న రైతులుకు 91.08శాతం రెన్యూవల్ కూడా జరిగిందన్నారు. 18ఏళ్ళ నుంచి 59ఏళ్ళలోపు వయసు ఉన్న రైతులందరు ఈ పథకానికి అర్హులని, ఆధార్‌కార్డుపై నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారన్నారు. ప్రతీ ఏడాది కూడా ఆగస్టు 15నే ప్రామాణికంగా తీసుకుని పేర్లను నమోదు చేసుకుంటారని, పట్టాదారు పాస్ పుస్తకాలున్న ప్రతీరైతుకు రైతుబీమా పథకం వర్తిస్తుందన్నారు. ఎకరం భూమి ఉన్న రైతునుంచి వంద ఎకరాలున్న రైతుకు కూడా ఒకే రకమైన బీమా వర్తిస్తుందన్నారు. ఇప్పటికే ఈ పథకంలో నమోదైనవారు నూతనంగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో రైతుభీమా కింద అర్హులుగా నమోదు చేసుకునేందుకు గడువు ముగిసిందని, జూన్ 5వ తేదీవరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినవారిని అర్హులుగా పరిగణించారన్నా రు. సీసీఎల్ఏ(భూభారతి)లో లేని భూములున్న రైతులకు బీమావర్తింపు ఉండదని, తాజా సర్క్యూలర్‌లో స్పష్టం చేశారు. ఏఈవోల వద్ద ఆయా గ్రామాల జాబితాలు ఉంటాయని, అయితే పేరునమోదు చేసుకునే రైతు స్థానికంగా ఉండాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా, రైతుతోపాటు నామినీ ఆధార్‌కార్డుల నకలు ప్రతులను, నామినీ నమోదు పత్రాన్ని పూరించి ఏఈవోలకు ఇవ్వాలని, చట్టపరమైన వారసత్వం కలిగినవారు నామినీగా ఉండాలన్నారు. కాగ, వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వారికి ఎంతో అండగా భీమా ఉపయోగపడుతుందన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

**-ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రమాధాలు సంభవించకుండా పకడ్భందీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. ఆదివారం మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎడ్జెర్ల చెరువు, పురుషోత్తమాయగూడెం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలన్నారు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లరాదని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలిపేలా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివారం ఉండరాదన్నారు. అదేవిధంగా ఎడ్జెర్ల వాగు పరివాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువుల కాపరులు అటువైపు వెళ్లరాదని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని, వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాద్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ పరిశీలనలోన ఎస్పి వెంట సీఐ రాజ్‌కుమార్, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

గార్ల, ఆగస్టు17, ప్రభాతవార్త:

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ సూచించారు. ఆదివారం మండంలోని రామాపురం లోలెవెల్ వంతెన, సీతంపేట పెద్దచెరువులను సందర్శించారు. గ్రామస్థాయి సిబ్బంది క్షేత్రస్థాయిలోనే ఉంటూ స్థానిక పరిస్థితులను గమనిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవడానికి సిద్దంగా ఉండాలని సూచించారు. మండలాల ప్రత్యేక అధికారులు మండలస్థాయి బృందంతో కలసి చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, బ్రిడ్జిలు తదితర అన్ని సమస్యాత్మక ప్రాంతాలు తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో విపత్తుల నివారణ సిబ్బంది, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, బృందాలు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు, హరిప్రసాద్, డాక్టర్ కిరణ్‌కుమార్, తహశీల్దారు నాగరాజు, కృష్ణవేణి, శారధ, ఎంపిడివోలు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి సిబ్బంది ఉన్నారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు

**-గణేష్ మండప నిర్వాహకులు పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపం నకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయ డానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఆ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూగణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు పోలీస్ పెట్రోలింగ్ అనే వెబ్ సైట్ నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు.వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి జగిత్యాల జిల్లా పోలీసు వారి విజ్ఞప్తి భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి.గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి. మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను నియమించాలి.గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి. మండపాల్లో మరియు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు.విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందుగానే తెలియపరచాలి. తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ చూసుకోవడం జరుగుతుంది.మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలి.మధ్యాహ్నాం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున మరియు నిమజ్జనం రోజున నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలిగించకుండా శోభాయాత్రను నిర్వహించుకోవాలి.గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం చేయ కూడదు.శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా స్లొగన్స్ చేయకూడదు. శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రుమర్స్, వదంతులు నమ్మకూడదు ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ గణేష్ మండపల వద్ద, శోభాయాత్రలో మహిళలకు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.. గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలను సరైన కండిషన్లో ఉండాలి , అదేవిధంగా డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం సంబంధించిన పేపర్స్ ఉండాలి. గణేష్ మండపాలో పాయింట్ బుక్స్ ను ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీస్ శాఖ వారు మండపాలను పర్యవేక్షి స్తారు వారికి సహకరించాలి. పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి సహకరించవలసిందిగా మనవి.

## నేరాలు-దారుణాలు

### కష్టజీవుల పాలిట శాపంగా మారుతున్న హార్ట్ ఎటాక్

**హార్ట్ ఎటాక్‌తో నిరుపేద మహిళ మృతి**

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన నిరుపేద మహిళ హార్ట్ ఎటాక్‌తో మరణించారు. వివరాల్లోకి వెళితే తుంగూరు గ్రామానికి చెందిన పిట్టల శోభ భర్తను కోల్పోయి ఒంటరి జీవితం గడుపుతూ ఎవరి మీద ఆధారపడకుండా తన సొంత కాళ్లపై కష్టపడుతూ పండ్ల బండితో జీవనం సాగిస్తుంది. కష్టపడుతున్న మహిళలను దేవుడు కన్నెర చేశాడు.ఆదివారం ఉదయం 3 గంటల సమయం లో ఆకస్మికంగా చాతిలో నొప్పి రావడంతో ఆసుపత్రి కి తరలించగా ఆస్పత్రికి తరలిస్తున్నప్పుడు మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిత్యం అందరితో కలివిడిగా ఉంటూ నవ్వుతూ పలకరిస్తుండే శోభ హఠాత్తుగా చనిపోయింది అనే విషయాన్ని ఎవరు నమ్మలేకపోతున్నట్టు తెలుపుతున్నారు. పేదరికంలో ఉన్న ఉన్నంతలో తన శక్తి మేర కష్టపడుతూ జీవనాన్ని కొనసాగిస్తున్న పేదవారి జీవితాల్లో గుండె జబ్బులు తీరని విషాదాన్ని నింపుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. అనారోగ్య రీత్యా తీవ్ర ఒడిదుడుకుల మధ్య కూడా శక్తిమేర అప్పులు చేసి ఆసుపత్రిలో ఖర్చు చేశామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంత డబ్బు ఖర్చు పెట్టినా కాపాడుకోలేకపోయామని ఆర్థికంగా నష్టపోయి కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్న మహిళను కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

### చేపల వేటకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా జాలరి మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బత్కేపల్లి గ్రామానికి చెందిన జాలరి మన్నే రాయ నర్సు (59 )ఆదివారము ఉదయం గ్రామ శివారులో ఉన్న చెరువులో చేపల వేటకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పొలం గట్టు మీద పడి అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. మృతుని భార్య మన్నే లక్షి ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### కారుకు నిప్పు అంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

గంగాధర,ప్రభాత వార్త :



మండల కేంద్రంలోని మధుర నగర్ కి చెందిన మోతే శ్రీహరి రెడ్డి తన కారుని ఇంటి పక్కన పార్కింగ్ చేయగా శనివారం రోజున రాత్రి 11:30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కారుకు నిప్పు అంటించరు. కారు యజమాని మంటలు గమనించి ఆ మంటలను ఆర్పి పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై తెలిపారు

### ఎస్సి, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయుల మహాగర్జన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఎస్సి ఎస్టీ ఉద్యోగ,ఉపాధ్యాయులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ రోస్టర్ లో లెక్కించడం కారణంగా రెండు దశాబ్దాలుగా పదోన్నతులు రాకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయి అని తెలంగాణ గిరిజన ఉపా ధ్యాయ సంఘం టి, జి ,యు ,యస్ ,జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల్ గోవింద్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనరల్ రోస్టర్‌లో ఉన్న ఎస్సి, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అడక్వేసి కింద లెక్కించకుండా ,రిజర్వేషన్ రోస్టర్‌లోనే అడక్వేసినీ చూపి ఎవరి వాటా ప్రకారం వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్‌తో సెప్టెం బర్ 21 న ఎస్సి, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులచే హైదరాబాద్ లో మాహా గర్జన నిర్వహిస్తున్నట్లు ఎస్సి, ఎస్టీ పదోన్నతుల్లో కన్సిక్వాన్సియల్ సీనియా రిటీ నీ పకడ్బందీగా అమలు చేయాలని ఎస్సి, ఎస్టీ ఫలాలను జి.ఓ నెం.2 ద్వారా లాక్కుంటుందని, అడక్వేసి విధానంలో ఎస్సి, ఎస్టీలకు తీవ్ర అన్యా టయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### రోటరీ అపి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 17 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్.అనంతరం ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్,నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, మహేశ్వర్ రావు,రాజేశ్వర్‌రెడ్డి,ప్రకాశ్,ఏనుగుల రాజు, మణి,మున్నా,హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణ శివారులోని బతుకమ్మ సొల్ల వద్ద ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో బొడిగే సందీప్ అనే యువకుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి కథనం ప్రకారం... బొడిగె సందీప్(25) ఆదివారం తన స్కూటీ పై బతుకమ్మ సొల్ల వద్ద నుండి వస్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొనడంతో సందీప్ కు తీవ్ర గాయాలయ్యాయని, వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ సందీప్ అప్పటికే మృతి చెందాడు. మృతుడికి భార్య ప్రత్యూష, ఇద్దరు పిల్లలు శ్రీత్విక్, ఆయాన్ష్ లు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా సందీప్ ను ఢీకొని ఆగకుండా తప్పించుకుని వెళ్లిన వాహనాన్ని పోలీసులు విచారణ జరిపి స్వాధీనం తీసుకున్నట్లు తెలిసింది.

**- మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన బొడిగే సందీప్ కుటుంబ సభ్యులు తిరుపతి లను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. సందీప్ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.






# ఇందిరమ్మ రాజ్యంలో పేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**భీమారం, ప్రభాతవార్త :**

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన జంగిలి వరలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా భీమారం మండల అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా ఎదురుచూసిన ఇందిరమ్మ ఇంటి కల నెరవేరిన వేల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఈ ప్రాంత ఎమ్మెల్యే రాష్ట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో మండలంలోని అన్ని గ్రామాలలో పేదవారి ఇంటి కల సహకారమైందన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం రెండు కూడా జోడెద్దుల లాగ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకు వెళ్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్ది దారుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్న మన్నారు. రానున్న రోజులలో ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయి మద్దతు ఉండాలని ఆయన కోరారు. ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ



అధ్యక్షుడు కొత్తపల్లి అజయ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సయ్యద్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ భూరం అరుణ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మబ్బుల్, ఎండి అమిర్, అడ్లగట్ట ప్రేమ్, ఉరుమట్ల లక్ష్మన్, సురకంటి రాజారెడ్డి, ఆవ శంకర్, పడాల వెంకటచారి, బక్కూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాల వల్ల స్నేహభావం పెరుగుతుంది

**దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి**



**భీమారం, ప్రభాతవార్త:** భీమారం మండలంలోని ఈదుల్ లింగంపేట గ్రామంలో దోసిలి ఫౌండేషన్ ఆద్వర్యంలో మూడు రోజుల నుండి వాలి బాల్ టోర్నమెంట్ నిర్వహించగా శనివారం రాత్రి తో ముగిసింది. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి అనిల్ రెడ్డి టీమ్ మెంబర్స్ కి రూ. 7వేలు, మెమెంటో, రెండవ బహుమతి వంశీ టీమ్ మెంబెర్స్ కి రూ. 2వేలు, మెమొంటోను స్థానిక నాయకులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ యువకులు అన్ని క్రీడాలలో పాల్గొనడం ద్వారా స్నేహ భావాలు, క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం కలిగి యువత కూడా మంచి మార్గంలో ముందుకు వెళ్ళడానికి తోడ్పడుతుందన్నారు. ఇలాంటి క్రీడలు ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తున్నటువంటి సింగిరెడ్డి నరేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ మిట్టపల్లి రాజిరెడ్డి, జిల్లా నాయకులు ఉరుమట్ల లక్ష్మన్, సర్వానందం, మాజీ సర్పంచ్ వంగ వేంకటేశం, ఎర్నల రాజేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ భురం అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి సూచనతో గ్రామానికి చెందిన గాడిపెల్లి అంజగౌడ్ రూ. 41వేలు, క్యాతం రఘు రెడ్డి రూ. 23వేలు, చెపిర్యాల్టి లక్ష్మి రూ. 60వేల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను వారి కుటుంబ సభ్యులకు ఆదివారం పంపిణీ చేశారు. మండలంలోని తొందర్రావుపేట్ మగ్గిడి బుచ్చిరాజు, బక్కూరి రుక్మిణి, కొల్లూరి రాజులకు ఆయా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లీ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డీ, ఉరుమడ్ల నర్సయ్య, మార్గం నర్స రెడ్డీ, కట్కం గంగాధర్, యూత్ సభ్యులు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరట్టంలో నీట మునిగిన పంటలు

**భారీవర్షానికి ఉప్పొంగిన జంపన్న వాగు,**
**వందలాది ఎకరాల్లో నాట్లువేసిన వరినష్టం,**
**ఎవరొచ్చినా చూసివెల్లడమె, కాని సాయమేది?**
**ప్రభుత్వం ఈసారైన రైతులను ఆదుకునేనా?,**



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 17)** అకాలవర్షాలకు వాగులుపొంగినీటమునిగితె నష్టం అందిస్తామని ప్రభుత్వం చెబుతుంది, ఈక్రమంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీవర్షాలకు మేడారం సమీపంలోని జంపన్నవాగు పొంగిపక్కనే గలవరిపంటను ముంచింది. నాట్లువేసి వారంరోజులు కూడకాలేదు. ఊరట్టం క్రాస్ నుంచి వాగునీరు పంటసాగు పూర్తిగా నీళ్లలో మునిగి పనికిరాకుండా మురిగింది. అనిరైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు వాగునీళ్లువరదప్రవాహం ఊరి సమీపంలోకి వచ్చిందన్నారు. రెండురోజులు వర్షాలుతగ్గడం మూలంగా వాగు ఉధృతితగ్గిందని తెలిపారు. ఎవరొచ్చినా చూసివెల్లేవాల్లె కాని పంట నష్టపోయిన,రైతులకు సాయం చేద్దామనే వాళ్లుకరువయ్యరని అంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటె ఊరట్టం రైతులకు పంటలు పోయి నిరాశ్రయులు కావడం జరుగుతుందని తెలిపారు. జంపన్నవాగు వరద ఉధృతితొ ప్రవహిస్తె ఎడమవైపున వరదంతా ఊరట్టంవైపున పంట పోలాల్లోకి వరద చేరుతుంది, వారంరోజులకు ఆ నీరంతా ఇంకి పోతుందన్నారు. వేసిన పంటంతా మురిగి పోతుందని తెలిపారు. ..ఈసారైన పంటనష్టం చేసేనా వేలాది రూపాయలు పెట్టు బడిపెట్టి పంటసాగుచేస్తె వాగు ముంచింది. వాగుప్రవాహనికి ప్రతిరైతు సాగుచేసిన పంటనీట మునిగింది ఈసారైన పంటనష్టం అందించేనా? అని ఊరట్టం కొత్తూరు, కన్నెపెల్లి, మేడారం రైతులు అది కారులను ప్రశ్నిస్తున్నారు. తహశీల్దార్ సురేష్ బాబు సందర్శించి పరశీలించారని, వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించలేదన్నారు మార్కెట్ చైర్ పర్సన్, అదనపుకలెక్టర్ ఊరట్టం, మేడారం సందర్శించి నీటమునిగిన పంటను చూసివెల్లారని రైతులు, గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా పంటనష్టం అందించాలని కోరారు. పంటనష్టం అందిస్తారని రైతులు ఎదురు చూస్తున్నారు. ..కరకట్ట నిర్మించాలని రైతులు విజ్ఞప్తి!!!!!!!!!!! వాగులు పొంగితె పంటలు మునుగకుండా కరకట్ట నిర్మించాలని పలుగ్రామాల రైతులు కోరుతున్నారు. ప్రతీసారి వర్షాకాలం ఇదేపరిస్తిది నెలకుంటుంది. అదికారులు రావడం చూసెవెల్లడం కరకట్ట నిర్మించాలని ఊరట్టం మేడారం, కొత్తూరు, కన్నెపెల్లి, నార్లాపురం గ్రామాల ప్రజలు, రైతులు కోరారు. ప్రభుత్వం కూడ కరకట్టనిర్మాణానికి ఈవేసవిలొ నిర్మిస్తామని తెలిపింది. అధికారులే పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. రైతుల మొరను అలకించడం లేదని, పిబ్రవరిలొ మహజాతర ఉంటుంది ఖరీప్ సాగు యాసంగి పంటవేయ వద్దని అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలొ వాగుపొంగి నీటమునుగు తుంది. నష్టపోతాము, యాసంగిసాగుచేస్తె జాతరని సాగుచేయవద్దంటారు. రెండువిధాలుగా నష్టపోతున్నామని తెలిపారు. పరిహారం మాత్రం ఇవ్వడం లేదని తెలిపారు.

# శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పూజలు



**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు బీర్ నంది నరసింహ చారి ఆది శ్రీనివాస్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ ఎత్తిరాదు నరసయ్య ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు దివాకర్, నేతి శ్రీనివాస్, చిలివేరి విజయకుమార్, గోడికే రాములు, కోట గంగాధర్, చిట్యాల పద్మ, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణం, మైపాల్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి జిల్లా కార్యదర్శిగా పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్

**కట్టంగూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త,**



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శిగా మండలం లోని ఐటిపాములకు చెందిన పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ ను నియమిస్తూ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ గతంలో కట్టంగూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఈ సందర్భంగా తన నియమాకానికి కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నక్రేకంటి మొగిలయ్య, బీజేపీ రాష్ట్ర, నాయకులకు ఈ సందర్భంగా పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి సరఫరాకు అంతరాయం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

పట్టణంలో ఈనెల 18 19వ తేదీల్లో నీటి సరఫరాకు అంతరాయం కలగనుందని మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని ఫిల్టర్ బెడ్ వద్ద డి ఐ మెయిన్ పైప్ లైన్ రిపేర్ లో ఉన్నందున మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయబడుతుందని పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రేగొండ ఆగస్టు17 ప్రభాతవార్త :

1998 1999 లో పదవ తరగతి చదువు కున్న విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగాల క్రాస్ వద్ద ఉన్న భారతీ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులంతా 26 సంవత్సరాల అనంతరం ఒకచోట కలిసిన సందర్భం అనిర్వచనీయం. పాత మిత్రులందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాతరోజులు గుర్తు చేసుకున్నారు. ఈ



సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించి, పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 26 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో తమ ముందుకు రావడం, సన్మానించడం శుభ పరిణామమని కొనియాడారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ గురువులు బోధించిన చదువులు, వారి ఆశీస్సుల కారణంగా తామంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, మల్లికార్జున రావు, నాగేశ్వర్ రావు, ప్రసన్నత రావు, రత్నకుమార్, శంకర్ రావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ నిర్వహణ సన్నాహక సమావేశం

### - కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయులవిస్తృత సమావేశం

పాల్వంచ టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ పరిధి షాన్భాగ్ ఫంక్షన్ హాల్లో త్వరలో 3నెలల్లో జరగబోయే స్వర్ణోత్సవ వేడుక సన్నాహక సమావేశంలో 15 రకాల కమిటీ చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చక్రవర్తి మాట్లాడుతూ.. 1975 ఏర్పాటు అయినా గురుకుల పాఠశాలలో కిన్నెరసాని ప్రథమంఅనీ,వేల మంది ఉన్నత స్థాయి కు వెళ్లారని,ఖండాలు దాటి ఎదిగిన అందరూ హాజరైయి. కన్నతల్లి లాంటి చదివిన పాఠశాల అభివృద్ధి కోసం, గత అనుబంధం, అనుభవం పా లుపంచుకోవాలనీ కోరారు, అన్నీ రకాల కమిటీ భాధ్యతతో విజయవంతం చేయాలనీ, అలాగే సమావేశం కు హాజరు అయ్యేలా గూగుల్ షిట్ లో నమోదు చేయాలనీ కోరారు. సుమారు ఈ రోజు వరకు 800మంది విద్యార్థులు నమోదు అయినట్లు తెలిపారు,గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు చనిపోయిన వారికీ మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు, ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల కార్యక్రమం విజయవంతం కోసం సలహాలు సూచనలు చేశారు,ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు, సిబ్బంది పాల్గోన్నారు.



## పాత పాల్వంచ విజయశాంభవీ అమ్మవారి దేవాలయంలో ఘనంగా ప్రథమ వార్షికోత్సవం, శ్రావణమాస బోనాలు

### - పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:



మహిళలతో కలిసి బోనమెత్తుకొన్న కొత్వాపాత పాల్వంచ రజక వీధిలోని విజయశాంభవీ అమ్మవారి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవ పూజలు, శ్రావణమాస బోనాలు ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా పూజారులు సతీష్ శర్మ, సంపత్ అయ్యగార్ల ఆధ్వర్యంలో అమ్మవారికి హోమం, కుంకుమ పూజలు, శ్రావణమాసపు బోనాలు నిర్వహించారు. చివరి రోజు ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. మహిళలతో కలిసి కొత్వాల బోనమెత్తారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో రజక సంఘం నాయకులు నిమ్మల భద్రం, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు కందుకూరి రాము, స్థానిక మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రేగొండలో ఘనంగా పోచమ్మ బోనాలు

రేగొండ ఆగస్టు 17 ప్రభాతవార్త :

మండల కేంద్రంతో పాటు గోరి కొత్తపల్లి, రేగొండ మండలంలోని పలు గ్రామాలలో పోచమ్మ తల్లికి ప్రజలు ఘనంగా బోనాలు నిర్వహించారు. ఆదివారం గ్రామాలలో ప్రతీ ఇంటి నుంచి బోనం తయారు చేసుకొని మహిళలు పోచమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. యువకుల కేరింతలు మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావాలని, తమ కుటుంబాలు చల్లగా ఉండాలని గ్రామ దేవతలైన పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లికి కోళ్లు, మేకలు బలి ఇచ్చి మొక్కులు సమర్పించారు. బంధుమిత్రులతో కలిసి విందు వినోదాలు చేసుకున్నారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

చిట్యాల, ఆగస్టు 17 ప్రభాతవార్త:

మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన ఉడుత మోహన్ తన మొబైల్ ఫోన్ ను గత ఐదు నెలల క్రితం పోగొట్టుకున్నారు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆదేశాల మే రకు కానిస్టేబుల్ లాల్ సింగ్ సి ఈ ఐ ఆర్ పోర్టర్ ద్వారా కనుగొన్నాడు. ఈ మేర కు ఎస్ఐ చేతుల మీదుగా బాధితుడికి మొబైల్ ఫోన్ అందించారు.

## జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా భద్రయ్య

చిట్యాల, ఆగస్టు 17 ప్రభాతవార్త:

మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన శనిగర పు భద్రయ్య ఎన్నికయ్యా రు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో మాదిగ ఉద్యోగుల నూతన కమిటీని ఎన్ను కున్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ పొలిటి బ్యూరో సభ్యు డు, ఎం ఈ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బొడ్డు దయాకర్, ముఖ్య సలహాదారులు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం కొమురయ్య లు హాజరయ్యా రు. అధ్యక్షుడిగా ఆరిశం స్వామి, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు భద్రయ్య లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## ఉధృతంగా పాఖాల మత్తడి

ఖానాపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పాఖాల సరస్సు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకొని జలకళను సంతరించుకొని గత రెండు రోజులుగా మత్తడి పడుతుంది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరదల వల్ల మత్తడి ఫీటున్నర ఎత్తుతో ఉధృతంగా మత్తడి ఉధృతంగా పోస్తుంది. పర్యటకులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఖాల గేట్లను మూసివేశారు. మత్తడి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అశోక్‌నగర్ లోలెవల్ బ్రిడ్జిపై వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నందున అటువైపు వెళ్లే వాహనాలను ఖానాపురం మీదు నుండి కొత్తగూడవైపు మళ్లించారు. ప్రజలు పర్యటకులు, అధికారులకు సహకరించాలని ఎస్ఐ రఘుపతి కోరారు. యువకులు కూడా భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని కాల్వల ప్రాంతాల వద్ద ఉండరాదని అన్నారు. ఒక రోజు సంతోషాన్ని చూసుకుంటే మన కుటుంబ సభ్యులకు ఆ బాధ జీవితాంతం ఉంటుందని ఇలాంటి విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు.

# బొగ్గు రంగంలో పనిచేస్తున్న అధికారుల సమస్యలు పరిష్కరించాలి

### భూపాలపల్లిలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

### నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన

భూపాలపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త

దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమలో పనిచేస్తున్న అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మీ మపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు అన్నారు. సింగరేణి శాఖకు చెందిన కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని ఏరియాల ఆఫీసర్స్ ప్రతినిధులు పాల్గొని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో అసోసియేషన్ శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మీ మపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు మాట్లాడుతూ పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పి ఆర్ పి) అంశాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకుని, కోల్ ఇండియాలో ఇప్పటికే




గత కొంతకాలం క్రితమే రిలేటెడ్ పే చెల్లింపులు జరిపినప్పటికీ, సింగరేణి అధికారులకు ఇలాంటివి ఇంకా చెల్లించకపోవడం విచారకరం అని అన్నారు. ఇది అధికారుల వేతనంలో ఒక భాగం కాబట్టి తక్షణమే చెల్లించాలని కోరారు. పి ఆర్ పి ప్రస్తుత పరిస్థితిపై విశ్లేషించి, త్వరితగతిన చెల్లింపులు జరిగేలా అసోసియేషన్ తగు చర్యలు తీసుకుంటుందని వివరించారు. అధికారుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కొనసాగుతున్న ఆందోళనల్లో భాగంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల ఆఫీసర్స్, ప్రతినిధుల సూచనలు తీసుకుని నల్ల బ్యాడ్జిలు ధరించడం కొనసాగించాలని ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నెల 31 వరకు నల్ల బ్యాడ్జిలు ధరించడం కొనసాగుతుందని, తరువాత కార్యాచరణను సమయానుకూలంగా తెలియజేస్తామని చెప్పారు. పై అధికారుల నుండి ఎలాంటి హామీ రాలేదు కాబట్టి, ప్రస్తుతం ఆందోళనను శాంతియుతంగా నల్ల బ్యాడ్జిలు ధరించి కొనసాగించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్రం లోని అన్ని సింగరేణి ప్రాంతాల ఆఫీసర్స్ ప్రతినిధులు, సీఎంఓఏఐ సింగరేణి ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సిహెచ్ రాజగోపాల్, నాయకులు నజీర్, అన్ని ప్రాంతాల సింగరేణి ఆఫీసర్స్ ప్రతినిధులు, సీఎంఓఏఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షునిగా పుట్టపాక రాజేందర్ ఎన్నిక

దుగ్గొండి, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక రాజేందర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సిఐటియు మహాసభ సమావేశం జరిగిందన్నారు. అందులో రెండో సారి ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడుతామన్నారు. సిఐటియు కార్మికుల సమస్యల పరిష్కరించే విధంగా నిరంతరం పాటుపడుతానన్నారు. ఈ ఎన్నిక సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగుల సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకయ్య ఆధ్వర్యంలో ఎన్నిక జరిగిందన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘ భవనం వద్ద నుండి బస్టాండు వద్దకు ప్రధాన రోడ్డుపై శ్రీకృష్ణుడి విగ్రహాన్ని అందంగా అలంకరించి ఉట్టితోశోభాయాత్ర నిర్వహించారు. ఒగ్గు డోలు కళాకారుల విన్యాసాలతో, చిన్నారుల కోలాటం, డీజే చప్పుళ్ళతో, యువతీ యువకుల నృత్యాలతో బస్టాండ్ వద్దకు చేరుకు న్నారు. శోభా యాత్రలో చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలు ఆకుట్టుకున్నారు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే వేడుకలో పలువురు యువ కులు ఉత్సహంగా పాల్గొని ఉట్టి కొట్టారు. ఈ కార్యక్ర మంలో పాల్గొనడానికి యువకులు ఎంతో ఆసక్తి చూపారు. బస్టాండ్ వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉట్టి కొట్టడం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్ర మంలో యాదవ సంఘం అధ్యక్షులు సందవేని గంగయ్య, ఉపాధ్యక్షులు సందవేని సతీష్, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, కోశాధికారి కాల్వ కొమురయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజి ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, మాజీ అధ్య క్షులు ఆవుల లచ్చన్న, కాల్వ శీను ,మారం తిరుపతి, మారం మహేష్, ఆవుల రాజశేఖర్, వేల్పుల రాము ,కాల్వ గంగన్న, రేషవేణి మల్లయ్య పోలగాని నాగయ్య జక్కుల గంగయ్య, యాదవ సంఘం ,యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో దొంగతనం

**-7 వేల నగదు, రశీదు బుక్‌ల చోరీ**

**చందుర్తి ఆగస్టు 17 ప్రభాతవార్త:**



చందుర్తి మండల కేంద్ర శివారులోని మర్రిగడ్డ ప్రధాన రహదారిలో దీక్షి త ఇండేన్ గ్యాస్ ఏజేన్సీలో శనివారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మండల కేంద్ర శివారులో గల ఈ ఏజేన్సీలో దొంగతనానికిపాల్పడ్డ దొంగలు ముందుగా సీసీ కెమెరా వైరు, కరెంట్ ఫ్యూజ్ తొలగించినట్లు తెలిపారు. ఏజేన్సీ ఆఫీసు గది గోడను గడ్డపారతో కూల్చి కార్యాలయంలో ఉన్న రూ.7 వేల నగదును, రశీదుబుక్ లు ఎతు_కెళ్లినట్లు నిర్వాహకులు మార్త సత్తయ్య తెలిపారు. ఇదే విషయమై చందుర్తి ఎస్సై రమేష్‌ను వివరణ కోరగా దొంగతనం జరిగింది నిజమేనని, రూ.7వేల నగదు, రశీదు బుక్‌లు మాయమైనట్లు తెలిపారు, ఐదు రోజుల క్రితం మర్రిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. మధ్యాహ్న వంట రూంలోని సిలెండర్, రెండు వంపాత్రలను, వాటి మూతలను ఎత్తుకెళ్లారని, ఈ నెల 12పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ చందుర్తిపోలీసులకు ఫిర్యాదు చేశారు,కాగా ఈ విషయం చందుర్తి పోలీసులు బయటకు రానివ్వలేదు . చందుర్తి ఇండేన్ గ్యాస్ ఏజేన్సీలో దొంగలు పడడంతో, మర్రిగడ్డ పాఠశాలలో దొంగలు పడ్డ విషయం బయటకు పొక్కింది, చందుర్తి మండల కేంద్రానికి కూత వేటలో దొంగతనాలు జరుగుతున్నప్పటికీ పోలీసులు ఏం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ఇప్పటికైనా దొంగతనాలపై పోలీసులు దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడు కలను ప్రజలు ఘనంగా జరుపు కున్నారు. కృష్ణా ష్టమి సందర్భంగా కృష్ణాలయాలలో అభిషేకాలు జలాభి షేకాలు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగ రంగ వైభవంగా నిర్వహిం చారు. కృష్ణాష్టమి సందర్భంగా గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్న పల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను యాదవ కులస్తుల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టి కొట్టిన విజేతలకు నగదు ప్రోత్సా క బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు ముష్కే రవి, ఉపాధ్యక్షులు జునుమాల మల్లేష్ ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, యాదవ సంఘం మాజీ సర్పంచ్ లు ఈద సత్యనారాయణ రెడ్డి, కొనుకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థలం లేని నిరుపేదలకు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు

**-ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకులు**

**రుద్రంగి ప్రభాత వార్త:**



ఇంటి స్థలం లేని అర్హులైన నిరుపేదలకు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఏ ఆది శ్రీనివాస్ చొరవతో రుద్రంగి మండలానికి ఇప్పటికే కోట్ల అభివృద్ధి జరిగిందని, ఇంటి నిర్మాణానికి స్థలం లేని నిరుపేదలు భాదపడుతున్నరని తెలుసుకొని ఎంఎల్‌ఏ ఆది శ్రీనివాస్ వారికి స్థలం ఇచ్చి ఇంటిని నిర్మించి ఇస్తామని తెలిపారని అన్నారు. మొదటి విడుతలో 325 ఇండ్లు మంజూరు చేస్తే రుద్రంగి గ్రామానికి 225 ఇండ్లు మంజూరై అయినాయని అన్నారు. యూరియా కొరత ఉందని రాజకీయం చేస్తున్నారని, వారి హాయంలో ఇటువంటి సంఘటనలు జరిగిన మట్లాడని వ్యక్తులు ఇవాళ రోడ్లెక్కి రాద్ధంతం చేస్తున్నారని మండిపడ్డారు. రాత్రి 12 గంటలకు ఎంఎల్‌ఏ కు ఫోన్ చేసిన యూరియా పంపిస్తారని అన్నారు. ప్రభుత్వం వచ్చి 20 నెలలే అయితుందని, ఇంక మాకు సమయం ఉందని మాకిచ్చిన సమయంలో పనులు చేయకపోతే అపుడు నిలదీయాలని వారు అన్నారు. రానున్న ఎలక్షన్ లలో కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని, వడ్డించటోడు మనోడైతే తినడానికి కొదవ లేనట్లు ఉంటుదంని, పైన ఎంఎల్‌ఏ ఆది శ్రీనివాస్ ఉన్నాడని, మన ఊరు అభివృద్ధికి కొదవ లేదని అన్నారు. ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి నాయకులు బైర గంగమల్లయ్య తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం నర్సయ్య, కేసిరెడ్డి నర్సా రెడ్డి, తర్రె లింగం, పల్లి గంగాదర్, అల్లూరి లచ్చిరెడ్డి, అంబాటి శ్రీదర్, కట్కూరి దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

**ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**చందుర్తి, ఆగస్టు 17: ప్రభాతవార్త:**



చందుర్తి మండలం మూడపల్లి లో ఆదివారంరోడ్డు ప్రమాదం జరిగింది, కోరుట్ల-వేముల టవాడ ప్రధాన రహదారిపై బజాజ్ డిస్కవరీ ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపు వస్తుండగా మూడపల్లి బస్టాండ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో నర్సింగాపూర్ వైపునకు రోడ్ క్రాస్ చేస్తుండగా వేములవాడ వైపు వెళ్లే కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో కిషన్, చరణ్‌లకు గాయాలు కాగా కిషన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన ఇద్దరు కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఘనంగా శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుకలు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని అభయహస్త హనుమాన్ నగర్ కాలనీకి చెందిన రామగిరి నర్సవ్వ కాలానికి ఎదురీదుతూ..ఆదివారం తో తన వయస్సు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా..కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వగృహంలో శతాధిక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శతధిక వృద్ధురాలు నర్సవ్వ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 101సంవత్సరంలో అడుగిడిన సందర్బంగా కుమారుడు రామగిరి రమేష్ నర్సమ్మ, కూతుళ్లు భూమక్క, సత్తమ్మ, లక్షి ్మ నర్సు ల ఆధ్వర్యంలో మనవళ్ళు, మనవరాళ్లు, ముని మనవళ్ల కుటుంబ సభ్యుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి, ఘనంగా జన్మదిన వేడుకలు జరిపి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా నర్సవ్వ కి వెండి గిన్నెలో పాలు త్రాగించి, కుటుంబ సభ్యులు అందరూ..శతాధిక వృద్ధురాలి ఆశీషులు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపి భవన నిర్మాణానికి ఎంపీ నిధులు మంజూరు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**

మెటుపల్లి మండల ఆర్‌ఎంపి సబ్యుల సంఘ భవన నిర్మాణానికి



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తన ఎంపీ ల్యాడ్స్ నుండి రూ.3 లక్షలు నిధులు మంజూరు చేయగా..ప్రొసీడింగ్ పత్రాన్ని సంఘం సబ్యులకు బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు సమక్షంలో ఆదివారం అందచేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తన పార్లమెంటు పరిధిలోని అన్ని కుల సంఘాల అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని, నిస్వార్ధంగా గ్రామాలలో విశేష సేవలు అందిస్తున్న ఆర్‌ఎంపి పి.ఎం.పి ల భవనానికి నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్, సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీధర్, చిలివేరి మల్లేష్, జిల్లా ఐటీసీ కన్వీనర్ తెడ్డువెంకటేష్, ఆర్.ఎం.పి అసోసియేషన్ మండల అధ్యక్షులు డాక్టర్ బండి శంకర్, ఆర్‌ఎంపి అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గాజంగి రాజ మల్లయ్య, పులి సంజీవ్, నలిమెల నరసింహారెడ్డి, జిన్న శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రాయితి వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

రాయితీపై వ్యవసాయ పరికరాల్ని పొందడానికీ గంభీరావుపేట మండలంలోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎండి సల్లావుద్దీన్ ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులు, 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న, సూక్ష్మ రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం చొప్పున సబ్సిడీ మీద పరికరాలు అందిస్తున్నట్లు వివరించారు. బాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, రోటవేటర్, కల్టివేటర్, బ్రష్ కట్టర్ మరియు సీడ్కం ఫర్టిలైజర్ డ్రిల్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.రాయితీ పొందడానికీ అర్హతగల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలన్నారు. మట్టి నమూనా పరీక్షలు కూడా చేసుకొని ఉండి, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, వ్యవసాయ, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్సులు అప్లికేషన్ కు జతచేసి ఈ నెల 23వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని కోరారు. ప్రతి ఒక్క రైతు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## వాట్సాప్ మెసేజ్ తో..ఆడబిడ్డ ఆహ్వానం మనసును కదిలించింది



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

వాట్సప్ ద్వారా ఆడబిడ్డ పంపిన ప్రత్యేక ఆహ్వానానికి మాజీ మంత్రి కేటీఆర్ మనసు కదిలించింది. ప్రతి అమ్మాయి తన వివాహానికి నాన్న ఆశీర్వాదం, అన్నయ్య అండ కావాలని కోరుకుంటుంది. కానీ నా చెల్లి తన నాన్న, అన్నయ్యను కోల్పోయిన తర్వాత ఆ లోటును తీర్చమని నన్ను పిలిచింది.ఆమె ఆహ్వానం నాకు కేవలం ఆహ్వానం కాదు..అది నా మీద ఉంచిన నమ్మకం, ఒక అన్నయ్యపై ఉంచిన ఆశ. ఆలబిడ్డ కోరికను గౌరవించడం నా బాధ్యతగా, కర్తవ్యం గా భావించాను. ఆహ్వానాన్ని అందుకున్న మాజీ మంత్రి సిరిసిల్ల నియోజవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు గంభీరావుపేట మండలం నర్మా ల గ్రామానికి చెందిన ధ్యాన బోయిన నవిత సంజయ్ వివాహానికి ఆదివారము హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ధ్యాన బోయిన నర్సింలు జీవితకాలం బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేశారు. కరోనా విపత్తు సమయంలో మరణించారు. ఆ తర్వాత ఆ ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వారి కుమారుడు ధ్యానబోయిన నరేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. నరేష్ చనిపోయిన తన అవయవాలు జీవన్ దాన్ కు దానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. నికార్సైన తెలంగాణ బిడ్డలే బిఆర్ఎస్ బలము బలగమని చెల్లెలు నవిత ఆనందంలో భాగస్వామి కావడం, ఆమెకు అండగా నిలవడం అన్నగా, ఆత్మీయుడిగా నా బాధ్యత కేటీఆర్ భావించారు. ప్రజలతో ఉన్న అనుబంధం రాజకీయాలకు మించినది. ఇలాంటి సందర్భాలు నాకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయి. మనందరికీ ఒక్కటే కుటుంబం అని గుర్తుచేస్తూ వివాహానికి హాజరయ్యారు.చెల్లెలు నవితసంజయ్ దంపతుల కొత్త జీవిత ప్రయాణం సంతోషం, ప్రేమ, అనురాగ ఆప్యాయలతో ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ ఆ నూతన వధూవరులను దీవించారు. బీఆర్ఎస్ పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని వారికి హామీ ఇచ్చారు. వివాహానికి హాజరైన పలువురు యువకులు బంధువులు కేటీఆర్ తో సెల్ఫీ లు దిగారు. ఆయన వెంట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య లతోపాటు మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాయితిపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

రాయితీపై వ్యవసాయ పరికరాల్ని పొందడానికీ ఇల్లంతకుంట మండలంలోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులు,5 ఎకరాల్లోపు ఉన్న చిన్న,సూక్ష్మ రైతులకు 50 శాతం,ఇతర రైతులకు 40 శాతం చొప్పున సబ్సిడీ మీద పరికరాలు అందిస్తున్నట్లు వివరించారు.బ్యాటరీ స్ప్రేయర్,పవర్ స్ప్రేయర్, రోటవేటర్,కల్టివేటర్,బ్రష్ కట్టర్ మరియు సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.రాయితీ పొందడానికీ అర్హతగల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలన్నారు.మట్టి నమూనా పరీక్షలు కూడా చేసుకోవాలని సూచించారు.రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,ఆధార్, వ్యవసాయ,బ్యాంక్ పాస్ బుక్ జిరాక్సులు దరఖాస్తు ఫారానికి కు జతచేసి ఈ నెల 23వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని కోరారు. ప్రతి ఒక్క రైతు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థానం సూపరింటెండెంట్ రాజన్ బాబు బదిలీ

*భువనగిరి ఆగస్టు 17 ప్రభాతవార్త:*

తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ మరోసారి కీలక మార్పులు చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థానంలో సూపరింటెండెంట్గా డిప్యూటేషన్లో పని చేస్తున్న ఎం. రాజన్ బాబును విధుల నుండి తప్పించి, ఆయనను రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో తిరిగి హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసింది.రాజన్ బాబును గతంలో సాధారణ బదిలీల్లో వేములవాడ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానానికి పంపించారు.అయితే ఆ తర్వాత ఆయనను డిప్యూటేషన్పై యాదగిరిగుట్ట లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థానానికి తీసుకొచ్చారు.తాజాగా ఆయనపై వచ్చిన పలు ఆరోపణలు, పరిపాలనలో తలెత్తిన సమస్యలు కారణంగా ఈ డిప్యూటేషన్ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.రాజన్ బాబు వెంటనే వేములవాడ దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వద్ద రిపోర్ట్ చేయాలంటూ గత నెల 26న రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన నేటికీ యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి పుణ్యక్షేత్రంలోనే విధులు నిర్వహిస్తున్న తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.యాదగిరిగుట్ట, వేములవాడ దేవస్థానాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఈ ఉత్తర్వులను అమలు చేసి, శాఖకు తక్షణమే నివేదిక సమర్పించాలని ఎండోమెంట్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులు స్పష్టంగా పేర్కొన్నారు.ఈ నిర్ణయం యాదగిరిగుట్ట దేవస్థానం సిబ్బంది వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాజన్ బాబు పదవీకాలంలో దేవస్థానం పరిపాలనలో కొన్ని వివాదాస్పద అంశాలు, ఆరోపణలు తలెత్తాయని, వాటినే దృష్టిలో ఉంచుకొని ఎండోమెంట్స్ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం కొనసాగుతుంది.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

*: ఆత్మకూరు(ఎం), ఆగష్టు 17 ప్రభాతవార్త*

: మండలంలోని కూరెళ్ళ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకు ముందు బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన ఉప సర్పంచ్ కొమ్ము నరేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్, బీఆర్ఎస్ పార్టీ మండలి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కూరెళ్ళ మత్స్యగిరి, బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలగూడెం సాయికిరణ్, గుండ రాజు, భాషబోయిన మల్లేష్, ఎల్లంకి కుమార్, దడు వెంకటేష్, దడు సతీష్, కూరెళ్ళ యాదగిరి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, కూరెళ్ళ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ, కూరెళ్ళ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కూరెళ్ల రమేష్, ఉప్పల నరసింహ, గడ్డం నరేష్, కూరెళ్ళ రవి, మారుపాక ఐలయ్యా, నిమ్మల నరసింహ, సోమనబోయిన సత్తయ్య, బెజ్జంకి భిక్షం, నార్కట్టపల్లి సహదేవులు, డాక్టర్ సుధగాని లక్ష్మయ్య, భాషబోయిన వెంకటయ్య, తుమ్మలగూడెం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## వెంకట్రావుపల్లిలో కేసీఆర్ కిట్ పంపిణి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని వెంకట్రావు పల్లిలో తల్లులకు ఆదివారం కే సి ఆర్ కిట్ అందించారు. పేదింటి తల్లులకు కిట్ ఎంతో ఉపయోగమని బి ఆర్ ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంద్ర చందన్,పార్టీ గ్రామ అధ్యక్షులు తోటపెల్లి తిరుపతి,జెట్టి నాగరాజు,ఐరెడ్డి అ ఖిల్ రెడ్డి,జెట్టి నవీన్, పోరెడ్డి హరికాంత్ రెడ్డి, నర్సింగోజు శ్రవణ్,యాగండ్ల ప్రశాంత్, ఎంద్ర వెంకటేష్,రామగిరి ప్రవీణ్ పాల్గొన్నారు.

## అక్తర్ పాషా మరణం సీపీఐ తీరని లోటు

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

*గుండాల, ఆగష్టు 17 (ప్రభాతవార్త)*



:యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు అక్తర్ పాషా అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతితో సీపీఐ పార్టీ కే కాదు, బడుగు బలహీన వర్గాల ఉద్యమాలు కూడా ఒక బలమైన స్ఫూర్తిదాయక నాయకుడిని కోల్పోయాయని పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.మరిపడిగ గ్రామంలో పాషా పార్థివ దేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి వై. దామోదర్ రెడ్డి పూలమాల వేసి, ఎర్రగుడ్డ కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మూడు దశాబ్దాలుగా సీపీఐ జెండా కింద బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం పాషా పోరాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి చేడ చంద్రన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆది సాయన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. హరిచంద్ర, మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ , మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పాల్వాయి దయాకర్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు బక్కయ్య, జి. వెంకన్న, స్వామి, చంద్రయ్య, జి. రామచంద్రు, శాఖ కార్యదర్శి యాదయ్య, బిక్షం తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# జ్యోతి ప్లే స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించబడ్డాయి. పాఠశాల ఆవరణ పూలతో, అలంకరణలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారులు బాలకృష్ణులు, రాధమ్మ , గోపికల వేషధారణలో ఆకట్టుకుని, కృష్ణుడి జీవితాన్ని ప్రతిబింబించే శ్లోకాలు, పాటలు, నృత్యాలు ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు మాట్లా డుతూ – ప్రతి పండుగకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందని, వాటిని జరుపుకోవడం ద్వారా పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు అలవడతాయని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ సూర్యనమస్కారాలు చేయడం ద్వారా ఆరోగ్యం, ఏకాగ్రత పెంపొందుతుందని, తులసి పూజ వలన ఆధ్యాత్మికత, పవిత్రత, పర్యావరణ ప్రాధాన్యత నేర్చుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా భగవద్గీత చదవడం ద్వారా పిల్లలలో ఆత్మవిశ్వాసం, నిజాయితీ, నైతిక విలువలు పెరుగుతాయని, తల్లిదండ్రులు పిల్లలతో కలిసి రోజూ 1–2 శ్లోకాలు అయినా చదివే అలవాటు చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో కలిసి ఉత్సాహంగా పాల్గొని, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. వేడుకలు చివరగా ప్రసాదం పంపిణీ చేసి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సామూహిక ప్రార్థనతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మోనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలు పచ్చి అబద్ధం

## నమ్మి ఓట్లేస్తే మమ్ములను నట్టేట ముంచింది ఈ ప్రభుత్వం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పలు గ్రామాల పర్యటనలో భాగంగా లక్షీ   మ్మపూర్ గ్రామస్తులు రైతులు ప్రజలతో కాసేపు ముచ్చటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు పచ్చి అబద్ధం అని రైతులు ప్రజలే గుర్తించారని ఇది ప్రతిపక్షాల ఆరోపణ కాదని ప్రజల ఆవేదన అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారని ఆరు గ్యారంటీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు రైతు భరోసా సక్రమంగా రాలేదని రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు ప్రజా పాలన పేరుతో ప్రజలను వంచిస్తూ ఇందిరమ్మ పాలన పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు 20 నెలల కాలంలో కొత్త పెన్షన్ లు ప్రారంభించలేదని తులం బంగారం ఊసే లేదన్నారు ఇచ్చిన హామీలు అమలు చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హామీలు నెరవేర్చవరకు ప్రజల పక్షాన అండగా ఉండి పోరాటం చేస్తామని పేర్కొన్నారు వారి వెంట రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయకులు హరీష్ నరేష్ గ్రామస్థులు తదితరులు ఉన్నారు

# తొందరగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకోండి

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:



ఇందిరమ్మ ఇల్లు తొందరగా కట్టుకొని ప్రభుత్వం అందించే ఐదు లక్షల సహాయన్ని పొందాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు మండలంలోని లచ్చక్కపేట గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు దారు తిరుపతి ఇంటి నిర్మాణానికి . మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పూజ చేశారు అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ విధంగానైతే రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన స్యాచిరేషన్ ప్రాతిపదికన ఇండ్లు లేని నిరుపేద వర్గాల వారిని అందరిని వారికి గృహ నిర్మాణ సదుపాయం కల్పించాలని ఆలోచనతోని నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేసారన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత దశాబ్ద కాలం ఒక విధంగా చెప్పాలంటే గృహ నిర్మాణ శాఖనే కనుమరుగయిందన్నారు హౌసింగ్ అమలు చేయడం ఒక అంశం అయితే గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖనే రద్దు చేసిందన్నారుఅప్పుడు ఎన్నికల ముందు జనంలో ఉన్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని 3 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణానికి సహాయం అందిస్తున్నామని పత్రాలు అందజేశారు3 లక్షల రూపాయల మంజూరు పత్రాలు గత ప్రభుత్వంలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి అన్నారురాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఇందిరమ్మ రాజ్యం స్థాపనలో భాగంగా అర్హులైన నిరుపేద వర్గాలను అందరిని గుర్తిస్తూ ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మాణం చేపట్టే విధంగా పారదర్శకంగా అధికారులతో పరిశీలింప చేసి అర్హులను గుర్తింపచేసి ప్రతి మండలంలో ముందుగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని గృహ నిర్మాణలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందో ఇప్పుడు నియోజకవర్గం అంత ఇల్లు లేని వారికి 3500 లబ్ధిదారులను గుర్తించి 5 లక్షల రూపాయలతో ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు2025 2026 సంవత్సరంలో రాష్ట్రంలో ప్రభుత్వం 4 లక్షల పైచిలుకు ఇంటి నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు ఈ మూడు సంవత్సరాల పదవి కాలం ముగిసేసరికి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు అందరు ఒక ఇంటి వారిని చేయడమే లక్ష   ్యంగా ముందుకు వెళ్తుందన్నారుగత ప్రభుత్వం మూడు లక్షలు ఇంటి నిర్మాణానికి అంచన వేస్తే పెరిగిన అంచనాలకు అనుగుణంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు లక్షలు పెంచి 5 లక్షల రూపాయల ఇంటి నిర్మాణ కార్యక్రమం అమలు చేసిందన్నారుమొదటి విడతగా 3500 మంజూరు చేసుకున్నాం మళ్లీ దశలవారీగా అందరికీ ఇల్లు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారులబ్ధిదారులు అందరూ త్వరతగతిన పూర్తి చేసుకోవాలన్నారుఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక సంబంధించి కూడా తహసీల్దార్ ను సంప్రదిస్తే ఇసుక సమీపంలో ఉన్న క్వారీలతోని వారికి అందింప చేసే విదంగా లబ్ధిదారులు కేవలం రవాణా చార్జీలు భరించుకునే విధంగా ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారుగత ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ఏ విధంగా కనుమరుగు చేసిందో ఈరోజు ఆ కార్యక్రమాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పున ప్రారంభం చేయటం సంపూర్ణంగా స్యాచిరేషన్ ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్ర రాంచంద్రారెడ్డి, భేతీ శంకర్ రెడ్డి మాలపు సుధాకర్, ఆకుల రాజిరెడ్డి, రామడుగు రవి, జంగా గంగాధర్, విలాసపు రాజన్న, ఎండి మాక్బుల్ , అత్తినేని గోపాల్ ,గుమ్మడి మహేష్, ఎండి ఖయ్యూం,కాలగిరి సత్యనారాయణ రెడ్డి, కొక్కు గంగారం, కోనేరు శీను, తోట మల్లయ్య, లెక్కల ప్రభాకర్, డాక్టర్ శంకర్, మాజీ సర్పంచ్ దమ్మ రాజయ్య, అరికెళ్ల ప్రశాంత్, బాస మల్లన్న, సోహెల్ గోపినేని,రాయ మల్లు, ఎండి నజీర్ ,పీన్నం సత్యం, బేర మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన

# మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ హస్నాబాద్ గ్రామంలో ఆదివారం రోజున జగిత్యాల నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టున మొట్టమొదటి ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు నిరుపేద దళిత కడప లక్షి   మ్మ నరేష్ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట కాంగ్రెస్ నాయకులు గంగాధర్ నవీన్ జితేందర్ మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి మాజీ సర్పంచ్ గంగాధర్ మాజీ ఉప్ప సర్పంచ్ నవీన్ జితేందర్ సురేష్ వంశీ మహేందర్ శేఖర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా

# నలువాల తిరుపతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నాయకునిగా, బిజెపి బలోపేతానికి చేసిన కృషికి రూరల్ మండలం నర్సింగాపూర్ కు చెందిన నలువాల తిరుపతి ని పార్టీ అధిష్టానం బిజెపి పార్టీజగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించింది. గత 25 ఏండ్లుగా బిజెపి లో క్రమశిక్షణ కలిగిన వ్యక్తి గా గుర్తింపుతో మండల యువమోర్చ, కరీంనగర్ జిల్లా యువమోర్చ ఉపాధ్యక్షులుగా, బిజెపి మండల అధ్యక్షుడిగా, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి గా సమర్థవంతంగా భాధ్యతలను తిరుపతి నిర్వహించడం జరిగిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే తిరుపతి ని బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తనపై ఎంతో నమ్మకంతో తన నియామకానికి కృషి చేసిన ఎంపీ ధర్మపురి అర్వింద్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్య నారాయణరావు, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుతోపాటు నా శ్రేయోభిలాషిలాషులందరికి శ్రీ నలువాల తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఆర్యవైశ్య సంఘ (ఎల్.వి.ఆర్.పి) ప్రమాణ స్వీకారోత్సవం

సామూహిక వనభోజనాలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:





తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం కరీంనగర్ (ఎల్.వి.ఆర్.పి) లోని లక్ష్మీనగర్, వాసవి నగర్, రాఘవేంద్ర నగర్, పోచమ్మ వాడకాలనీల ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం, వనభోజనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కన్న కృష్ణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, వాసవి వృద్ధాశ్రమం అధ్యక్షులు సామ నారాయణ, జిల్లా ఆవోప అధ్యక్షులు కొమరవెల్లి వెంకటేశం, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ ట్రస్టు చైర్మన్ చిట్టి మల్ల శ్రీనివాస్, పట్టణ అవోపా అధ్యక్షులు నలుమాచు సుదర్శన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆర్య వైశ్య జిల్లా సంఘం ముఖ్య నాయకులు, అతిథుల సమక్షంలో రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. కరీంనగర్ లోని (లక్ష్మీనగర్, వాసవి నగర్, రాఘవేంద్రనగర్, పోచమ్మవాడ) ల ఆర్య వైశ్య అభ్యుదయ సంఘం (ఎల్.వి.ఆర్.పి) నూతన కార్యవర్గ అధ్యక్షులుగా గుడిసె రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దొంతుల పవన్ కుమార్, కోశాధికారిగా బొడ్ల శ్రీశైలం, అదనపు కార్యదర్శిగా కొంజర్ల నవీన్ కుమార్, పిఆర్ఓ గా పెద్ది రమేష్ తో పాటు 20 మంది గౌరవ సలహాదారులుగా, 20 మంది ఉపాధ్యక్షుల ుగా, 20 మంది సంయుక్త కార్యదర్శు లుగా, 20 మంది కార్యవర్గ సభ్యుల చేత వారి పదవి బాధ్యతలకు ప్రమాణస్వీ కారోత్సవాన్ని చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కన్న కృష్ణ, ఎన్నికైన నూతన అధ్యక్షులు గుడిసె రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... సమాజంలో ఆర్యవైశ్యులకు ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని, ఆర్యవైశ్యులు ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సేవా కార్య క్రమా ల్లో ఎప్పుడు ముందు వరుసలోనే అనే ఉంటారని అన్నారు. ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారం, వాణిజ్యం సేవా కార్యక్రమాల్లో కాకుండా ప్రజాసేవ, రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షిస్తూ పిలుపునిచ్చారు. ప్రతి ఆర్యవైశ్యుడు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఆర్యవైశ్యులంతా ఒకరికొకరు సహాయ, సహకారాలు అందించుకోవాలని, ప్రతి సంఘానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ ఘనంగా శాలువాలతో సత్కరించి వారికి మెమోటోలు అందజేశారు, సాంస్క ృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. సామూహిక వనభోజనా ల్లో భాగంగా ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులందరికీ విందు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు సిరిపురం నాగభూషణం, నేతి రవి కుమార్, బండ కృష్ణమూర్తి లతో పాటు వైశ్య సంఘం రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు, లక్ష్మీనగర్, వాసవి నగర్, రాఘవేంద్ర నగర్, పోచమ్మ వాడల్లోని సుమారు 400 మంది ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు, కులస్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## షఫీ ని పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల కేంద్రం కేశవపట్నం గ్రామానికి చెందిన మహమ్మద్ షఫీయొద్దీన్ ను కరీంనగర్ నివాసంలో ఆదివారం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ పరామర్శించారు. గత కొద్ది రోజుల క్రితం టూ వీలర్ వాహనం పై కరీంనగర్ నుండి కేశవపట్నం గ్రామానికి వస్తున్న సందర్భంలో మండలంలోని తాడికల్ గ్రామంలోని జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు వాహనంపై నుండి క్రిందపడి గాయపడిన మహమ్మద్ షఫీయొద్దీన్ ను ఎంపీ ఈటెల పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిల ను అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని నింపారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కందుల సంధ్యారాణి, మాడ గౌతమ్ రెడ్డి, చొప్పరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ,ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణాలయాలలో అభిషేకాలు జలాభిషేకాలు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను యాదవ కులస్తుల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టి కొట్టిన విజేతలకు నగదు ప్రోత్సాక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు ముష్కె రవి, ఉపాధ్యక్షులు జునుమాల మల్లేష్ ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, యాదవ సంఘం మాజీ సర్పంచ్ లు ఈద సత్యనారాయణ రెడ్డి, కొనుకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండలం సాహెబ్ పల్లి గ్రామానికి చెందిన దుర్గం కౌంసవ్వ అనే మహిళ నిన్న రాత్రి అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు కు విషయం తెలియజేయగ నిరుపేద కుటుంబానికి తన వంతు సాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కార్యక్రమంలో సాయబ్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆ నిరుపేద కుటుంబానికి ఇవ్వడం జరిగింది.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:





జూలపల్లి మండల కేంద్రంలో శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు స్థానిక శ్రీ రావుల మల్లికార్జున స్వామి దేవాలయం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా షీప్ బ్రీడర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తమ్మడవేనీ ఓదెలు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు, జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింహా యాదవ్ హాజరైయ్యారు. శ్రీ కృష్ణుని పూజధికార్యములు నిర్వహించి కృష్ణుడికి ఇష్టమైన ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు చాలా గొప్పవాడని చిన్న వయసులోనే తన నోటిలో ప్రపంచాన్ని తన మాతృమూర్తికి ప్రదర్శించిన గొప్ప మహనీయుడని ప్రపంచంలోనే అతి భయంకరంగా జరిగిన కురుక్షేత్ర రణరంగంలో శ్రీ కృష్ణుడు భగవద్గీతలో బోధించిన గీతోపదేశం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ సన్మార్గంలో పయనిస్తూ వారి ఆనందదాయకమైన జీవనాన్ని కొనసాగిస్తున్నారనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించడానికి వారు చేసిన బోధనలే కారణమని ఏ కాలంలోనైనా వారి బోధనలు ప్రపంచానికి మార్గదర్శకమని ప్రపంచానికి దేవుడు ఒక్కడే అని అతడే శ్రీ కృష్ణుడు అని అన్నారు. ఆ శ్రీ కృష్ణ పరమాత్ముడు యాదవ వంశంలో జన్మించడం యాదవులందరి గొప్పతనంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి యాదవ సంఘం అధ్యక్షులు కొమ్మ ఐలయ్య, మెండే రాజయ్య, మెండే మల్లేశం, మల్లెత్తుల బాలయ్య, మల్లెత్తుల నర్సయ్య, వెంసాని కొమురయ్య, మారం వెంకటరమణ, ఆవుల రాజు, మల్లెత్తుల అంజి, మల్లెత్తుల సంతోష్, మారం నాగరాజు, మారం సంతోష్, మారం రమేష్, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూజ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్డు శ్రీ లలిత పూజ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడి ఎన్నిక

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సంఘం సమావేశంలో హుజురాబాద్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గా మార్త రవీందర్ ఎంపి కయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు ఆర్. చారి మాట్లాడుతూ ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలపై ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రావిడెంట్ ఫండ్ విషయంపై ఈనెల 25 లోగా పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. హుజురాబాద్ యందు ఒక రిటైర్ మెంట్ భవనం కోసం ప్రయత్నం చేయాలన్నారు. సిసిఎస్ గానీ, పిఎఫ్ గానీ సభ్యులు చనిపోయిన వారి భార్యలకు నూతన పెన్షన్ ఇప్పించుటకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి పేరాల లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు ఈవిఆర్ నర్సయ్య, కోశాధికారి ఏ. బాపురెడ్డి, నాయకులు బొంగోని రాజమౌళి, ఎం. రాజమోళి, రావుల రఘుపతి, బి. గంగరాజులు, మండ కనకయ్య, రంగు పండరి, గోలి ఉపేందర్, వైకే స్వామి, కెపి రెడ్డి, బి. మొగిలి, పి. మల్లయ్య పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో దివంగత కుటుంబాలను పరామర్శించిన వొడితల ప్రణవ్

కమలాపూర్, ప్రభాత వార్త:



హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కమలా పూర్ మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. కమలా పూర్ మండల పరిధిలోని వంగపల్లి, శనిగరం, గూడూరు, కమలాపూర్, ఉప్పల్ గ్రామాల్లో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరా మర్శించారు. ఈ సందర్భంగా గూడూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన కొండపాక మహేష్, ఇటీవల గుండెపోటుతో మరణించిన పాక చంద్రు మొండయ్య, అంకతి సదానందం రిటైర్డ్ టీచర్ తండ్రి అంకతి వైకుంఠం ఇటీవలే మరణించగా వారి కుటుంబాలను ప్రణవ్ పరామర్శించి నివాళులు అర్పించారు. వారి వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ప్రణవ్ వెంట తౌటం రవీందర్, బాలసాని రమేష్, పేరాల సంపత్ రావు, తడుక శ్రీకాంత్, బొల్లం రాజు రెడ్డి, బండి కళాధర్, మామిడి చెట్టు చంద్రశేఖర్, భాషబోయిన రమేష్, పాక చంద్రమౌళి, గాలిబ్ నవీన్, శివానందం, శంకర్, ప్రశాంత్, పాక రాజు, పాక అనిల్, నందం, చిన్న, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై దళిత ముద్ర వేయడం సిగ్గుచేటు


-- బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు శిరీష అకినపల్లి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** పేదరికంలో మగ్గిపోతున్న బిడ్డల జీవితాలలో వెలుగులు నింపి, ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మార్గదర్శి, గురుకులాల వ్యవస్థ ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ యువతకు ఎల్లప్పుడూ ఐకాన్ గా ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని నిందించడం సిగ్గుచేటని, ఎల్లో మీడియా ఆయన పై తప్పుడు ప్రచారం మానుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు శిరీష అకినపల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఇటేటు రమ్మంటే ఇల్లంతా నాదే అన్నట్టు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినంక కూడా ఎల్లో మీడియా తెలంగాణలో ఇంకా ఆంధ్ర వార్తలు విరివిగా ఇష్టారీతిగా ప్రచారం చేస్తున్న, ఇంత వరకు బ్యాన్ చేయకపోవడం కేసీఆర్ గొప్పతనం అని అన్నారు. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ఎందుకని కేసీఆర్ మిమ్మల్ని ఏమనకుండా ఉంటే ఎల్లో మీడియా ఆంధ్రుల చెప్పులు మోస్తూ తెలంగాణ ప్రజల మీద ఆంధ్ర పరిపాలనని తిరిగి రుద్దే ప్రయత్నం చేస్తున్న ఎల్లో మీడియా వెంటనే ఆర్ఎస్పి కి క్షమాపణలు తెలుపాలని తెలిపారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఇండ్లు కట్టిస్తున్నాం

-- కాంగ్రెస్ నేత ప్రణవ్



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మాట ప్రకారం ప్రజలకు కట్టుబడి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, మొదటి విడతలో భాగంగా ఇప్పటికే 3,500 ఇళ్లు మంజూరు అయ్యాయని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సొంత మండలం వీణవంకలో కూడా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తై గృహ ప్రవేశాలు చేస్తున్నారని అన్నారు. ఆదివారం కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుడు సారయ్య నిర్మించు కుంటున్న ఇంటిని ప్రణవ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.... పదేళ్ల కాలంలో డబుల్ బెడ్ రూంల పేరుతో కాలయాపన చేసి ఒక్క ఇళ్ళు కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా, కనీసం కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంచలేని స్థితిలో ఉండి ఇప్పుడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి దఫాల వారిగా వారిగా సహాయం చేస్తుంటే అది చూసి ఓర్వలేని కౌశిక్ రెడ్డి ప్రజలను సోషల్ మీడియా వేదికగా అయోమయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దఫల వారిగా అర్హులైన అందరికి ఇళ్ళు ఇస్తామని ఇప్పటికే చెప్పామని, ప్రభుత్వం పేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని, ప్రజా సమస్యలు పట్టించుకొని కౌశిక్ రెడ్డి ప్రజల పట్ల కపట ప్రేమ నటిస్తున్నాడని అన్నారు.




## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన వరాల సంపత్, మంద రాజిరెడ్డి లు గత కొన్ని నెలల క్రితం అనారోగ్యాని కి గురై చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకోగా ఇటీవల ప్రభుత్వం నుండి మంజూరీ కాగా ఆదివారం మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు వరాల రమేష్, నాయకులు తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రణవ్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో జగ్గయ్యపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పొనగంటి బాపురావు తండ్రి పొనగంటి మధునారావు ఇటీవల మరణించారు. ఆదివారం వారి కుటుంబ సభ్యులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట తాజా, మాజీ కౌన్సిలర్ రాజు, ఇల్లందకుంట దేవాలయ మాజీ ఛైర్మెన్ కోటి, అజయ్, రవి, లింగయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ బాగున్నావా...

### కూరగాయలు అమ్ముకునే అమ్మను ఆప్యాయంగా పలకరించిన ప్రణవ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ - జమ్మికుంట ప్రధాన రహదారిపై అయ్యప్ప స్వామి ఆలయ పరిసరాల్లో కూరగాయలు అమ్ము కుంటున్న ఓ అవ్వను చూసి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆప్యాయంగా పలకరించారు. శనివారం రాత్రి జమ్మికుంటకు వస్తున్న క్రమంలో అవ్వను చూసి కారు ఆపి ముచ్చటించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కూరగాయల వ్యాపారంలో ఆదాయం, రాబడి ఎంత ఉంది, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగారు. అనంతరం కూరగాయలు కొనుగోలు చేశారు. ఏదైనా సమస్య ఉంటే తెలియజేస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరం....

-- డా. శ్రావణ్ కుమార్...

**వీణవంక, ప్రభాత వార్త:** వ్యక్తి పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరమని ఇంచార్జి ఉప వైద్యాధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బేతిగల్ ఉప కేంద్రంలో జాండిస్ ఔట్ బ్రేక్స్ నిర్ధారణలో ఆదివారం డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఇంటింటి సర్వేలో భాగంగా 38 ఇండ్లలో సర్వే నిర్వహించగా అందులో 83 మంది కి స్క్రీన్ నిర్వహించారు. అందులో ఇద్దరికి జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి, రక్త నమూనాలు సేకరించి మలేరియా నిర్ధారణకు పంపమన్నారు. ఇదిలా ఉండగా రాపిడ్ డయాగ్నొస్టిక్ పరీక్ష ద్వారా డెంగ్యూ లక్షణాలు ఏమైనా ఉన్నాయని 14 మందికి పరీక్షలు చేయగా వ్యాధి లక్షణాలు రాలేదన్నారు. నెల కాల వ్యవధిలో వచ్చిన కామెర్ల కేసులకు కారణాలు టైఫాయిడ్ లేక వైరల్ జ్వరాలకు సరియైన చికిత్స తీసుకోకపోవడం ద్వారానే అని ప్రాథమిక నిర్ధారణగా భావిస్తూ, శానిటేషన్ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మురికి కాలువలు శుభ్రం చేయాలని, ఇంటి చుట్టూ ప్రక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, జలుబు, దగ్గు, తలనొప్పులతో లక్షణాలు ఎవరికైనా కనిపిస్తే ఏఎన్ఎం, ఆశా లను సంప్రదించాలని, డెంగ్యూ లక్షణాలు వస్తే సమీప పిహెచ్‌సీ కి వెళ్లి డాక్టర్ ద్వారా మందులు తీసుకోవాలని అన్నారు. నేటి నుండి ఐదు రోజుల పాటు గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతుందని, దీనిని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యులు



# రాబోయే 2 రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

- పెద్దపల్లి జిల్లాకు యెల్లో అలర్ట్ జారీ
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



రానున్న 2 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణశాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం కారణంగా పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 18,19 తేదీలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం వర్షాలు కురిసే అవకాశం ఉందని, పెద్దపల్లి జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తం గా ఉండాలని కలెక్టర్ సూచిం చారు.నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెద్దపల్లి వార్త



# కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

- పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు
- వరంగల్ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త :**




కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న వరంగల్ అంబేద్కర్ భవన్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం కరపత్రం, పోస్టర్ ఆవిష్కరిం చారు. వేదిక జిల్లా కన్వీనర్, సమన్వయకర్త ముడి మడుగుల మల్లన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు హాజరై మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిరసిస్తూ ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, పోలీస్ క్యాంపులు ఎత్తివేయా లని, తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1/70 యాక్ట్, అటవీ హక్కుల పరిరక్షణ చట్టం, పెసా చట్టం, గ్రామసభ తీర్మానాలు అమలుపరచాలని, ఆదివాసులను చంపే హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు. ఈ దేశ సంపదపై హక్కు కొంతమంది కార్పొరేట్లకు మాత్రమే లేదని ఈ దేశ సంపద ప్రజలందరిదని తెలియజేస్తూ ఈనెల 24న హనుమకొండలో (వరంగల్) నిర్వ హించ తలపెట్టిన బహిరంగ సభను విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, హనంకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,ఆదివాసీ హక్కుల కార్యకర్తలు సోనీ సోరీ, బేలబాటియా, రమణా లక్ష్మయ్య, గోడెం గణేష్, పౌర హక్కుల సంఘాల నాయకులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, నారాయణరావు, ప్రొఫె సర్ హరగోపాల్, ప్రొఫెసర్ డి.నరసింహారెడ్డి, ప్రొఫెసర్ కే.వెంకట్ నారాయణ, ఎన్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భూర అభినవ్, వామపక్ష పార్టీల నాయకులు జాన్ వెస్లీ, చలపతిరావు, కూనంనేని సాంబశివరావు, పోటు రంగారావు, మల్లేపల్లి ప్రభాకర్, కె.విశ్వనాథ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర నాయకులు చంద్ర మోళి, రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, వేదిక రాష్ట్ర కో కన్వీనర్లు మార్వాడీ సుదర్శన్, కట్టా విశ్వనాథ్, రత్నకు మార్, గుమ్మడి కొమురయ్య, రామిల్ల బాపు, బొడ్డుపల్లి రవి, దుర్గం నగేష్, గూడూరు లవన్ కుమార్, జిందం ప్రసాద్, వై.లెనిన్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎరుకల రాజన్న, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, నారా వినోద్, బండారి రాజలింగు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలి

ఈ నెల 22న ప్రజా భవన్ ముందు చేపట్టే కార్యక్రమానికి మద్ధతు తెలపాలి

రామగుండం ఎమ్మెల్యేకు సింగరేణి కార్మిక సంఘాల జెఎసి నేతల వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఎమ్మెల్యేకు ఆదివారం జెఎసి నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. సింగరేణిలోని కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న జీతాలు పెంచకపోవడం బాధాకరమని అన్నారు. జీవో నెంబర్ 22ను గత ప్రభుత్వం గెజిట్ చేయకుండా వదిలేసిందన్నారు. సింగంరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపునకు ఈ నెల 22న హైదరాబాద్‌లోని ప్రజా భవన్ ముందు జరిగే కార్యక్రమంలో కోల్‌బెల్ట్ ఎమ్మెల్యే పాల్గొని మద్ధతుగా మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, వేతనాల పెంపునకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ వేతనాల పెంపునకు జరిగే పోరాటాలలో కార్మిక సంఘాలు కలిసి రావాలని కోరారు. సింగరేణి అధికారులు ఒకే కుటుంబం.. ఒకే గమ్యం.. ఒకే లక్ష్యంలో సింగరేణి అధికారులు మాత్రం కాంట్రాక్ట్ కార్మికులు యెడల నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న ఛలో ప్రజా భవన్‌కి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు మేదరి సారయ్య, తోకట రమేష్, మద్దెల శ్రీనివాస్ తదితరులున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని లోని శ్రీరామవిద్యానికేతన్‌లో 2001-02లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆధ్య పంక్షన్ హాల్‌లో జరిగింది. 41 మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ బాల్యస్మృతులను నెమరువేసుకున్నారు. తమకు చిన్ననాడు చదువు చెప్పిన గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వర్ రావు, జ్యోతి, లక్ష్మి, స్వరూప చంద్, పుష్పవేణి, చెట్ల శ్రీనివాస్, యూసఫ్, బాలసాని తిరుపతి, మొగిలి, కిషన్ రావు, ఐలయ్య, శంకర్, ప్రేమ్, పూర్వ విద్యార్థులు వెంకటేష్, తిరుపతి, నాగరాణి, వనిత, సూరజ్ తదితరు లున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**ఓదెల, ప్రభాతవార్త :**

ఓదెల మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ రోడ్డుకు శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఉట్టి వేడుకలు స్థానిక యువకులు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంకు మాజీ ధర్మకర్త డాక్టర్ కనికిరెడ్డి సతీష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ శ్రీ కృష్ణుడి జన్మాష్టమిని ఇక్కడి యువకులు మహిళలు పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం జరుపుకుంటారు శ్రీ కృష్ణుడు ధర్మాన్ని కాపాడడానికి చెడును సంహరించడానికి ఈ అవతారాన్ని ఎత్తాడు అలాగే ప్రజలందరూ కూడా ధర్మం వైపు నడవాలని ఏమి జరిగినా చివరకు ధర్మమే గెలుస్తుంది అన్నారు స్థానిక యువకులు ఈ కార్యక్రమానికి తనను భాగస్వామ్యం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ కొరకై మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ నిరంతరం కృషి

మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ కొరకై మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. విత్తన గణపతిని పంపిణీ చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్‌కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఎన్టీపీసీలో హరిత సేన బాధ్యులు విత్తన గణపతులను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గం కాలుష్య రహితంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమంలో లక్షలాది మొక్కలు నాటడం జరిగిందని, అదేవిధంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేనలో భాగంగా వేలాది మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఒక యజ్ఞం లా సంతోష్ కుమార్ పర్యావరణ పరిరక్షణకై కృషి చేయడం బావి తరాలకు ఎంతో ఉపయోగం అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి, విత్తన గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని రామగుండం నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, హరిత సేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, చెప్యాల రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి చేతుల్లో దేశ ప్రేమ హృదయాల్లో ముగింపు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



మట్టి చేతుల్లో దేశ ప్రేమ హృదయాల్లో అనే కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు గోదావరిఖనిలోని వీధులలో, పార్కులలో, స్కూల్ ఆవరణలలో, మసీదు ప్రాంగణాలలో, ఇండ్లల్లో మొక్కలను నాటారు. అదేవిధంగా పలువురు ప్రముఖులకు మొక్కలను బహుకరించారు. విద్యార్థినీ, విద్యార్థులకు డ్రాయింగ్, ఎలక్యూషన్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల డ్రామాలతోపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం స్థానిక అధ్యక్షురాలు సాబెరానాజ్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేందుకు మొక్కలను కంటి రెప్పలా కాపాడాలని అన్నారు. ఈ ఉద్యమ లక్ష్యం కేవలం చెట్లను, మొక్కలను నాటటంతోపాటు వాటిని కంటికి రెప్పల కాపాడడం, ప్రకృతి పట్ల, పర్యావరణం, భూమి పట్ల ప్రేమ దేశభక్తి, తోటి మానవుల పట్ల సోదరభావం, జంతువులు, వృక్షాల పట్ల సేవా ప్రేమ పిల్లల్లో పెంపొందించడం చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ లక్ష్యం అని చెప్పటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షాహెదా బేగం, సిఐఒ ఆర్గనైజర్ ఫహీమున్నీసా, ఉద్యమ కన్వీనర్ ఆయేషా సిద్దిఖా, పెద్దపల్లి సిఐఒ అధ్యక్షురాలు మలైరి ఇరమ్, తాహిరానాజియా వివిధ పాఠశాలల టీచర్స్ ఫరత్, తస్లీమ్, నాజియా, సనోవర్ బాల బాలికలు పెద్దలతో, తల్లిదండ్రులతో పాటు మంచిర్యాల జిల్లా మహిళా విభాగం జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులకు పసిడి పథకాలు



చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి పసిడి పథకాలను కైవసం చేసుకుని సైనిక్ పాఠశాల కీర్తి కిరీటాన్ని ఎగురవేశారు ఈ మేరకుప్రాంతీయ క్రీడా పాఠశాల, కరీంనగర్ మైదానంలో లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో చొప్పదండి మండలం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమగురుకుల సైనిక్ పాఠశాల కళాశాల, రుక్మాపూర్ విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు గెలచుకొన్నారు. అండర్ 20విభాగం లోగణేష్ 100 మీటర్ల రన్నింగ్ లో ప్రథమ స్థానం, లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్,విష్ణువర్ధన్, ప్రథమ స్థానం లాంగ్ జంప్ లోగోల్డ్ మెడల్అండర్16 విభాగం అభిలాష్ హై జంప్ ప్రథమ స్థానం అండర్16 గోల్డ్ మెడల్రోషన్ మూడు, 5 కిలోమీటర్ల నడక పోటీలలో ప్రథమ స్థానం అండర్20 విభాగంలో గోల్డ్ మెడల్ గెలుపొందారు. ఈ విద్యార్థులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.విజేతలైన విద్యార్థులను, పి ఈ టిసుమన్ ను పాఠశాల ప్రిన్సిపాల్ జి కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ , జూనియర్ వైస్ ప్రిన్సిపల్ ప్రమోద్ రాజు లు అభినందించారు.

# చొప్పదండి వార్త



# వృద్ధ మహిళ అదృశ్యం

*గంగాధర, ప్రభాతవార్త :*

గంగాధర మండలం మధుర నగర్ గ్రామానికి చెందిన పెగుడ మల్లవ్వ గ్/. నాంపల్లి అనే వృద్ధ మహిళ శనివారం రోజున మధ్యాహ్నం 3:00 లకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ తెలియకపోవడంతో ఆమె తమ్ముడు ఈరవేణి రాయమల్లు గంగాధర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు గంగాధర ఎస్సై బి వంశీకృష్ణ తెలిపారు

# డోలక్ రాజుకు అరుదైన గుర్తింపు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ వాయిద్య కళాకారుడు డోలక్ రాజుకు అరుదైన గుర్తింపు లభించింది ఈ మేరకుకరీంనగర్ కళాభారతిలో సల్వాజి మ్యూజికల్ గ్రూప్, సల్వాజి ఈవెంట్స్ కల్చరల్ ఆర్గనైజేషన్, కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 50 భజన మండలిలచే జరిగిన 10గంటల నిర్విరామ ఆధ్యాత్మిక భజన ప్రపంచ వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నే షనల్ ఆధ్యాత్మిక భజన కార్యక్రమంలో డోలక్ వాయిద్య కళాకారునిగా ప్రపంచ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ డోలక్ రాజుకి కృష్ణా ష్టమి సందర్భంగా కరీంనగర్ కళాభారతిలో కృష్ణాష్టమి వేడుక లలో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా సన్మా నించి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డును అందించారు.



# నూతన కార్యవర్గం ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త,



ది లెజెండ్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ను ఆదివారం ఎన్నుకున్నారు సంఘ సభ్యులంతా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అద్యక్షులుగా వద్లూరి గణేష్ ఉపాధ్యక్షులుగా కొంకటి సందీప్ ప్రధాన కార్యదర్శిగా కల్లెపెల్లి ప్రేమ్ కుమార్ సహా కార్యదర్శిగా కొత్తూరి ప్రేమ్ కుమార్ కోశాధికారిగా కొత్తూరి సాగర్ సోషల్ మీడియా ఇంచార్జీగా పెద్దేలి జగదీష్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు నరేష్, ప్రేమ్ కుమార్, రమేష్,వంశీ, రాజు, మహేష్, సంపత్, అనీల్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ యువత పోటీ చేయాలి

**పులి.దేవేందర్ ముదిరాజ్,మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు,పొన్నం.రాజు ముదిరాజ్,మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు.**

**స్థానిక ఎన్నికల్లో బీసీఖిలకు 42!! రిజర్వేషన్స్ కల్పించాలి.**

**బీసీ కులాలకు "మెపా" మద్దతుగా ఉంటుంది.**




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలోని మెపా జిల్లా కార్యాలయంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ ఆధ్వర్యంలోముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి.దేవేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు పొన్నం.రాజు ముదిరాజ్ విచ్చేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ యువత అత్యధికంగా స్థానాల్లో పోటీ చేసి జాతి గౌరవాన్ని, మన సత్తాను చూపించాలని తెలియజేస్తూ, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్స్ ను, ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కి ముదిరాజ్ సమాజం తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం, "మేమెంతో మాకు అంత" వచ్చే విధంగా స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ లకు అత్యధికంగా స్థానాల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని,అలాగే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ కుటుంబ సభ్యులందరూ ఐక్యతతో ఉంటూ అత్యధికంగా స్థానాల్లో పోటీ చేయాలని, బీసీ కులాల అందరికీ మెపా మద్దతుగా ఉంటుందని తెలియజేశారు, ముదిరాజ్ లకు, ముఖ్యంగా బీసీఖి లకు ద్రోహం చేసే పార్టీలకు రానున్న స్థానిక ఎన్నికల్లో కర్రు కాల్చివాత పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, రాజేందర్ ముదిరాజ్, కౌశిక్ ముదిరాజ్, కిరణ్ ముదిరాజ్, వంశీ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, సలేందర్ ముదిరాజ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ మేరకు చొప్పదండి మాజీ శాసనసభ్యులు బొడిగె శోభ కుమారుడు వికాస్ రవళిల వివాహ వేడుకలలో ఆయన పాల్గొని వధూవరులకు ఆశీర్వాదాలను అందజేశారు అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సత్తు మల్లయ్య వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు

# జిల్లా ఉత్తమ సహకార అధికారిగా సర్దార్ సింగ్

**రూ.6 కోట్లతో సహకార సంఘాలలో అభివృద్ధి పనులు**

**జిల్లా రైతుల సంక్షేమమే ఆయన ధ్యేయం**

**పంద్రాగస్టున మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**

**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా డి సి ఓ సర్దార్ సింగ్ కు 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ అధికారి అవార్డు వరించింది. ఈ అవార్డును పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా అందుకున్నారు. వృత్తినే దైవంగా భావించే ఆ అధికారికి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా సహకార అధికారిగా విధుల్లో చేరినప్పటి నుండి ములుగు జిల్లాలో ఉన్న పిఎసిఎస్ ల పనితీరు మెరుగుపడింది. డి సి ఓ గా సర్దార్ సింగ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 12 సహకార సంఘాలలో సుమారు 6 కోట్లతో పక్కా కార్యాలయ భవనాలు, గోదాములు నిర్మించారు. మల్లంపల్లి కొత్త మండల కేంద్రంలో పిఎసిఎస్ కార్యాలయ భవనము, 500 మెట్రిక్ టన్నుల గోదాము, వెంకటాపూర్ మండల కేంద్రంలో మూడంతస్తుల కార్యాలయ భవనము, నల్లగుంటలో 500 మెట్రిక్ టన్నుల గోదాము, ఇంచెర్లల్ కార్యాలయ భవనము, గోవిందరావుపేట మండలంలోని చల్వాయిలో 500 మెట్రిక్ టన్ల గోదాము, వస్త్రాలు 1000 మెట్రిక్ టన్నుల గోదాము, ములుగు జిల్లా కేంద్రంలో 1000 మెట్రిక్ టన్ల గోదాము, తాడ్వాయి మండలం కాటాపూర్ లో కార్యాలయ భవనము, 300 మెట్రిక్ టన్నుల గోదాము, ఎటురు నాగారము లో ఆఫీసు నిర్మాణా నికి ఐదు గుంటల స్థలం కేటా యింపు, మంగపేట మండలంలో మూడం తస్తుల బిల్డింగు, ఆఫీస్ కాంప్లెక్స్ 1000 మెట్రిక్ టన్నుల గోదాము, రాజుపేటలో ఆఫీస్ బిల్డింగు, వాజేడు లో 8 ఎకరాల ల్యాండ్ కేటాయింపు, నర్సాపూర్లో ఆఫీసు కార్యాలయం భవనం పై అంతస్తు నిర్మాణం, అలాగే ములుగు సొసైటీలో గోల్డ్ లోను, మంగపేట సొసైటీలో గోల్డ్ లోను ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. ములుగు డిసిఓ సర్దార్ సింగ్ నిత్యం విధినిర్వహణలో ఉంటూ రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి వారి సమస్యలు పరిష్కరించేందుకు ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తున్నారు. ప్రతి ఏటా ఖరీఫ్, రబి సీజన్లలో సీఎంఆర్ ధాన్యం విక్రయించడంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాడు. రైతులు ప్రతి ఒక్కరు మెంబర్షిప్ కలిగి ఉండాలి ములుగు..డిసిఓ ..సర్దార్ సింగ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్న రైతులు ప్రతి ఒక్కరు మెంబర్షిప్ పొంది ఉండాలని ములుగు డిసిఓ సర్దార్ సింగ్ సూచించారు. రైతులు భూసారాన్ని కాపాడేందుకుగాను రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని ఆయన అన్నారు.

# రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్డులో ఆదివారం క్రిప్సీ డేస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్య క్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ .పూజ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్డు శ్రీ లలిత పూజ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

# యూరియా కొరతపై రాజకీయం సరికాదు

**వేములవాడ, ప్రభాతవార్త.**

యూరియా కొరతపై రాజకీయం చేయటం సరికాదని వేములవాడ ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్‌తోపాటు పాలక వర్గ సభ్యులు అన్నారు. వేములవాడ ప్రాథమిక సహకార సంఘం పరిధిలో యూరియా కొరత ఉందని చెప్పగానే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి యూరియా సరఫరా చేయిస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ ప్రాథమిక సహకార సంఘం సమీపంలో వారు మాట్లాడారు. శుక్రవారం రాత్రి శ్రాతాజుపల్లిలో ఓ రైతు జన్మదిన వేడుకల్లో యూరియా సంచిని గిఫ్ట్‌గా ఇవ్వటం ప్రభుత్వాన్ని బధునాం చేయడమేనని అన్నారు. బర్త్ డే వేడుకల్లో సింగల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొనడం పట్ల వారు తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు యూరియా సరఫరా చేయడంలో ముందుండి సహకరించాలి కానీ ఇలా జన్మదిన వేడుకల్లో యూరియా కొరత ఉన్నట్లు, గిఫ్ట్‌గా యూరియా బస్తా ఇవ్వటం అందులో చైర్మన్ పాల్గొనడం సరికాదన్నారు. రైతులకు అందుబాటులో ఉండి యూరియాను సరఫరా



చేయాల్సిన బాధ్యత చైర్మన్‌పై ఉందన్నారు. వేములవాడ పరిధిలోని చెక్కపల్లి, వట్టెంల గోదాముల్లో ఇప్పటికే యూరియా బస్తాలను సరఫరా చేశామని వారు గుర్తు చేశారు. ఇంకా రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహాయంతో రైతులకు అందజేస్తామన్నారు.

## నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



పోలీస్ స్టేషన్లో పట్టణ పరిధిలోని డి.జే యజమనులతో ఆదివారం సమావేశం నిర్వహించి డి.జే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ..... నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్‌తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయాత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యానికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డి.జే నిర్వహకులపై డయల్100 కాల్స్ వస్తున్నాయని వేములవాడ పట్టణ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డి.జే లకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**-ఎస్సై ప్రశాంత్ రెడ్డి**

కొనరావుపేట ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పోలీస్ మీకోసం అనే కార్యక్రమాన్ని ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, డయల్ 100 వినియోగం, మహిళా భద్రత, సైబర్ భద్రత సూచనలు, 1930 సైబర్ హెల్ప్‌లైన్, సంచార్ సాథి వెబ్‌పోర్టల్, సిఈఐఆర్ పోర్టల్ తదితర అంశాలపై ఎస్సై అవగాహన కల్పించారు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, ఫైర్ సర్వీసెస్ 101, మాదక ద్రవ్యాల ముప్పు, ట్రాఫిక్ రూల్స్, మోసపూరిత కాల్స్,ఓటీపీ మోసాల నివారణ, సోషల్ మీడియా జాగ్రత్తలు తదితర వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు యువకులుపాల్గొన్నారు.



## కల్వర్టు నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో నిర్మిస్తున్న కల్వర్టు పనుల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మండల బిజెపి అధ్యక్షుడు మిరియాలకర్ బాలాజీ అన్నారు. ఆదివారం నిర్మాణం అవుతున్న కల్వాటును పరిశీలించి అనంతరంమాట్లాడుతూ ప్రత్యామ్నాయంగా రహదారుని ఏర్పాటు చేయకుండా కల్వర్టు పనులు ప్రారంభించడం వల్ల మండల ప్రజలు వేరే దారి లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే కాంట్రాక్టర్ కల్వర్ట్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపించారు. అధికారులు నిర్మాణం నాణ్యత లేకుండా పనులు చేస్తున్న పట్టించుకోవడంలేదని ఇకనైనా అధికారులు స్పందించి ప్రత్యామ్నాయంగా రహదారిని ఏర్పాటు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని కోరారు. ఆయన వెంట బిజెపి నాయకులు బైరగొని సురేష్ మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్ బడే నర్సయ్య దుర్గం తిరుపతి మల్లేశం సుమన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెక్కపల్లిలో మెగా కంటి చికిత్స శిబిరం

వేములవాడ, ప్రభాతవార్త.



నేడు వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వేహించనున్నారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు. కంటి ఆపరేషన్లు అవసరమున్న వారికి రేకుర్తి దవా ఖానాలో ఉచిత కంటి ఆపరేషన్లు చేసి వారి గ్రామాలకు పేషంట్లను అంబులెన్స్‌లో చేర్చుతారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో ప్రజలు పాల్గొనాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య కోరారు.

## ఎస్సి, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయుల మహాగర్జన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఎస్సి ఎస్టీ ఉద్యోగ,ఉపాధ్యాయులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ రోస్టర్ లో లెక్కించడం కారణంగా రెండు దశాబ్దాలుగా పదోన్నతులు రాకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయి అని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి, జి ,యు ,యస్ ,జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల్ గోవిందలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనరల్ రోస్టర్ లో ఉన్న ఎస్సి, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అడక్వేసి కింద లెక్కించకుండా ,రిజర్వేషన్ రోస్టర్ లోనే అడక్వేసి నీ చూపి ఎవరి వాటా ప్రకారం వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ తో సెప్టెంబర్ 21 న ఎస్సి,ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులచే హైదరాబాద్ లో మాహాగర్జన నిర్వహిస్తున్నట్లు ఎస్సి, ఎస్టీ పదోన్నతుల్లో కన్సిక్వాన్సియల్ సీనియారిటీ నీ పకడ్బందీగా అమలు చేయాలని ఎస్సి,ఎస్టీ ఫలాలను జి.ఓ నెం.2 ద్వారా లాక్కుంటుందని, అడక్వేసి విధానంలో ఎస్సి, ఎస్టీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# వేములవాడ వార్త

## బస్సు ప్రయాణానికి కరెంట్ తీగల అంతరాయం

**–నిలిచిన బస్సు.. పట్టించుకొని సెస్ అధికారులు**

ప్రభాతవార్త కొనరావుపేట:



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో కోరుట్ల ఎల్లారెడ్డి పేట రూట్ లో నడిచే కోరుట్ల డిపో బస్సు నిలిచి పోవడం మూలంగా రెండు జిల్లాల ప్రయాణికులకు అంతరాయం ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారు. మరిమడ్ల లో గల ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులకు కూడా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి నెల రోజులు గడుస్తున్న కానీ బస్సు నడపడం లేదు. దానికి కారణం రోడ్డుకు అడ్డంగా కరెంటు తీగలు క్రిందికి వ్రేలాడుతున్నాయి. ఎన్ని సార్లు కరెంట్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ప్రయాణీకులు, గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైన కరెంట్ అధికారులు స్పందించి రోడ్డు పునరుద్ధరించాలని కరెంట్ తీగలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## విశ్వహిందూ పరిషత్ గోరక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





వేములవాడ లో విశ్వహిందూ పరిషత్ గో రక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశం, ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ గోరక్ష సహ ప్రముఖ ఆకారపు కేశవరావు హాజరై మాట్లాడారు.. హిందువులు గో ఆధారిత వ్యవసాయం, గో ఆదారిత ఉత్పత్తులు ఉపయోగించాలని సూచించారు. విదేశీ ఉత్పత్తులకు అలవాటు పడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నామని ఇప్పటికైనా హిందువులు గోమాతను సంరక్షించుకొని గో ఆధారిత ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అనుకూలిస్తే జడ్పీ చైర్మన్ గా బరిలో ఉంటా : ఆసంపల్లి వాసు

**మంథని,ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీ చైర్మన్ సీటు తమకు అనుకూలంగా రిజర్వేషన్లు వస్తే జిల్లా పరిషత్ చైర్మన్ గా పోటీలో ఉంటానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్ కుమార్ ముఖ్య అనుచరుడు ఆసంపల్లి వాసు తెలిపారు. ఆదివారం ఆయన ప్రభాతవార్త తో మాట్లాడారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు అనుచరునిగా దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా సింగరేణి కార్మికునీ కుటుంబ సభ్యుడిగా అందరి మన్ననలను ఉన్న తనకు పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ గా పార్టీ అవకాశం కల్పిస్తుందనే నమ్మకం ఉందని ఆయన అన్నారు. పార్టీ కార్యక్రమాలు ఏవైనా తాను ముందుండి నడిపిస్తున్నానని ఆయన అన్నారు.గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సమయంలో ఎస్సీ సామాజికవర్గ ఓట్లను కాంగ్రెస్ పార్టీకి తీసుకురావడానికి కృషి చేసినట్లు ఆయన తెలిపారు.టిపిసిసి ఇచ్చిన ప్రతి పిలుపును పూర్తిస్థాయిలో పెద్దపెల్లి జిల్లాలో విజయవంతం అయ్యేలా కృషి చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీచైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ అయిన పక్షంలో తనకు అధిష్టానం అండదండలతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్ తో పాటు పలువురు మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి తాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేయడానికి తీవ్ర స్థాయిలో అధిష్టానం వద్ద ప్రయత్నం చేసిన అని కొన్ని అనివార్య కారణాలతో తనకు పార్టీ టికెట్ ఇవ్వలేకపోయింది అన్నారు. ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లాపరిషత్ చైర్మన్ పదవి తమకు అనుకూలం గా రిజర్వేషన్ వస్తే తప్పనిసరిగా అందరీ సహకారంతో బరిలో ఉంటానని ఆయన తెలిపారు.జిల్లాలోని మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పాటు పెద్దపల్లి,గోదావరిఖని ఎమ్మెల్యేలు విజయ రమణరావు, మక్కాన్ సింగ్, ధర్మపురి ఎమ్మెల్యే మంత్రి లక్ష్మణ్‌కుమార్ మద్దతుతో తాను జడ్పీ చైర్మన్ బరిలో ఉంటానని స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కోసం తాను టీపీసీసీ అధ్యక్షుడి దృష్టిలో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలనలో ఉంచే విధంగా తీసుకెళ్లాలని ఆయన అన్నారు. రిజర్వేషన్ ప్రక్రియ తర్వాత తమకు అనుకూలంగా జిల్లా పరిషత్ చైర్మన్ పదవి వస్తే జడ్పీ చైర్మన్ గా బరిలో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా సింగరేణి కార్మిక ప్రాంతానికి చెందిన కార్మిక కుటుంబానికి చెందిన ఆసంపల్లి వాసు దళిత సామాజిక మాదిగ వర్గానికి చెందిన వ్యక్తిగా అనేక ఉద్యమ పోరాటాలు చేసిన వ్యక్తిగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి అందరీ మనలను అందుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి చివరి సమయంలో సామాజిక వర్గ నేపథ్యంలో టికెట్ దక్కలేదు. అప్పటి నుండి పార్టీ అధిష్టానం దృష్టిలో ఉన్న ఆసంపల్లి వాసుకు జిల్లా పరిషత్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని పార్టీ భావిస్తున్నట్టు సమాచారం.

# రోడ్డు వేశారు మట్టి మరిచారు

**రామగిరి ,ప్రభాతవార్త :**

మండలంలోని కల్వచర్ల గ్రామం నుండి లొంక కేసారం గ్రామానికి వెళ్లే రహదారిలో సీసీ రోడ్డు వేసి నెలకు పై గడుస్తున్న రెండు దిక్కుల మట్టి పోయడం మరిచారు. ఈ రోడ్డు వెంబడి నిత్యం కార్లు, బైకులు వెళ్తుంటాయి దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దారి పొడుగుతా అక్కడక్కడ మూలమలుపులు ఉన్నాయి.దీనికి తోడు నామమాత్రంగా అక్కడక్కడ బర్మ్ వేసి,మిగతా రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకపోవడంతో ఈ మూలమలుపు ప్రాంతంలో ఎదురెదురుగా వాహనాలు వస్తే వాహనదారులు ఇబ్బందులు పడక తప్పట్లేదు.ఇటీవల వర్షాలు కురుస్తుండడంతో ఇరువైపులా మట్టి లేకపోవడం మూలాన వాహదారులకు రోడ్డు వెడల్పు అంతు చిక్కక సైడ్ కు ఉన్నటువంటి డ్రైనేజీలో పడే అవకాశం ఉంది.రోడ్డు వేసి నెలకు పైగా అవుతున్నా పూర్తిస్థాయిలో మట్టిని పోయకపోవడంతో ప్రమాదాలు



జరుగుతాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కాకుండా ప్రజల గురించి ఆలోచన చేసి దారి పొడుగుతా బర్మ్ దృఢంగా వెయ్యాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కురిసిన వర్షం కారణంగా వర్షపు వరద నీరు కూల్చిన గృహాలకు నీరు చేరి ఇబ్బందికి గురి అవుతున్నారు. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ స్పందించి రోడ్డుకు ఇరువైపులా మట్టి వేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# శ్రీకృష్ణ భగవానుడు చూపిన మార్గంలో నడవాలి

రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



శ్రీకృష్ణ భగవానుడు అందరికీ మార్గదర్శకుడని, ఆయన చూపించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డెపల్లి రామచందర్ ముఖ్య అతిథిగా హాజరై కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉట్టి కొట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణుని బాటలో నడవాలని, అప్పుడే ప్రాంతానికి గాని, కుటుంబానికి గాని మంచి జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో శ్రీకృష్ణుని గుడిని నిర్మిస్తానని, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, యాదవ సంఘం నాయకులు పాతపల్లి రవికుమార్ యాదవ్, మెండే లింగయ్య యాదవ్, చుక్కల శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ మధు తదితరులున్నారు.

# అవ్వ కళ్లు సజీవం

కుటుంబ సభ్యులను అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం మంత్రపురి కాలనీ నివాసి కనపర్తి సరోజన (76) గుండెపోటుతో శనివారం మరణించింది. సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా, యైటింక్లయిన్‌కాలనీ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు, తోటి సింగరేణి ఉద్యోగి వారి రెండవ కుమారుడు కనపర్తి సమ్మయ్యకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో కుటుంబ సభ్యులతో చర్చించగా అందరూ అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్‌కు సమాచారం ఇవ్వగా, ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ నరేందర్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు కనపర్తి శ్రీనివాస్, సమ్మయ్య, శంకర్, కుమార్తె స్వరూపలకు, సహకరించిన పావుశెట్టి శ్రీధర్, సమ్మయ్య, కందుకూరి సంతోష్‌లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, సలహాదారులు లగిశెట్టి చంద్రమోళి అభినందనలు తెలిపారు .




# త్వరలో దళిత బంధు నిరసన దీక్ష సమావేశాలు

**రామగిరి, ప్రభాతవార్త:**



గత కొంతకాలంనుండి దళితులను అంబేద్కర్ అభయ హస్తం పేరు పైన 12 లక్షలు ఇస్తామని చెప్పి దళితుల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చినంక దళితులను మోసం చేసిన విధానాన్ని నియోజక వర్గంలోని ప్రజలందరికీ త్వరలో తెలియజేస్తామని దళిత బంధు నాయకులు తెలిపారు. ఒక్క దళితులనే కాదు సబండ జాతులను కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి మోసం చేసిందని కాబట్టి ఆ 420 హామీల గురించి, అంబేద్కర్ అభయహస్తంపై పూర్తి వివరణ వచ్చేటట్టు ప్రతి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన విధానాన్ని వివరిస్తామన్నారు.ఈ 20 నెలల నుండి అంబేద్కర్ అభయ హస్తం పై భాంచను కాళ్లు మొక్కుతాము అని ఎన్నో సమావేశాల పైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకున్నాము అయినా గాని దళితులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రభుత్వాన్ని మెడలు వంచి అంబేద్కర్ అభయ హస్తము అలాగే దళిత బందు వచ్చేటట్టు కార్యక్రమాలు చేయబోతున్నామని దళితబంధు నాయకులు ఊట్ల శీను,గద్దల శంకర్ ఒక ప్రకటలో పేర్కొన్నారు.

# పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షులుగా కాని గంటి ఎర్ర శంకరయ్య

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం కేంద్రంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించి సంఘం కమిటీని ఎన్నుకున్నారు పెరిక సంఘం అధ్యక్షుడితో పాటు 11 మంది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కానుగంటి ఎర్ర శంకరయ్య, ఉపాధ్యక్షులుగా తీర్థాల వీరయ్య, అప్పని కుమారస్వామి, చింతం వెంకటస్వామి, బుద్దె రామస్వామి (డీలర్), ప్రధాన కార్యదర్శిగా సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా ఎంబాడి తిరుపతి ,గోపతి ఎర్ర మల్లయ్య, బుద్దె మహేందర్, దొమ్మటి సదయ్య, కోశాధికారిగా బోడకుంట రామచంద్రం లను ఎన్నుకున్నారు ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా అధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్టాండ్ పైనుండి పడి మేస్త్రి మృతి

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూరు గ్రామానికి చెందిన కొండ్ర రమేష్ (44) అనే మేస్త్రి స్టాండ్ పై నుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు ఆదివారం తెలిపారు. మానకొండూరు సిఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూరు గ్రామానికి చెందిన కొండ్ర రమేష్ జీవన ఉపాధి కోసం మేస్త్రీ పనిగా చేసుకుంటున్నాడు . మండల పరిధిలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో ఇంటి నిర్మాణం లో భాగంగా పిల్లర్స్ పోస్తుండగా స్టాండ్ పై నుండి రమేష్ కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనం ద్వారా కరీంనగర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందాడు. మృతుని భార్య శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ తెలిపారు. తండ్రి మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మృతునికి భార్య శారద, ముగ్గురు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నాడు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -మండల ఎంపీడీవో భీమేష్

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల బీర్ పూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో భీమేష్ తెలిపారు. గ్రామ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని మరో రెండు రోజులపాటు వర్షాలు ఉండే అవకాశం ఉందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈత కొట్టేందుకు యువత నదులు వాగుల వద్ద నీటిలోకి దిగవద్దని , మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ లను తాకవద్దనీ సూచించారు. మండల ప్రజలు అత్యవసరమైతే గానీ బయటకు వెళ్లొద్దని ముఖ్యంగా గోదావరి పరిసర ప్రాంతాలు కమ్మనూర్ మంగేళ, రంగసాగర్, రేకుల పెల్లి, చిత్రవేనీ గూడెం, చిన్న కోల్వాయి, ప్రజలు గోదావరి వైపు వెళ్లకుండా ఉండాలని పశువులు పెంపుడు జంతువుల అటు వైపు వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. శిథిలవస్థలో ఉన్న ఇండ్ల వాళ్ళు వెంటనే తమ ఇండ్లను ఖాళీ చేయగలరని గ్రామ కార్యదర్శి కి తెలియపరచి పునరవాసం పొందగలరని తెలిపారు. అత్యవసర పరిస్థితిలలో మండల అధికారులకు గ్రామ కార్యదర్శులకు గ్రామ పంచాయతీకి సమాచారం ఇవ్వగలరని అత్యవసర సమయంలో సంప్రదించడానికి 100 లో సంప్రదించగలరని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కాపాడుకుందామని ప్రజలందరూ సహకరించలని కోరుతున్నట్టు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు తుంగూర్ విద్యార్థి ఎంపిక

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైనట్టు పిడి చక్రం లక్ష్ మణ్ తెలిపారు. ఆదివారం రోజున జగిత్యాలలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 15 ఇయర్స్ జిల్లా లెవెల్ వాలీబాల్ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన శీలం శ్రీహర్ష జడ్పిహెచ్ఎస్ తుంగూర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నట్టు తెలిపారు. 18 ,19 తేదీలలో ఇబ్రహీంపట్నం విద్యాపీఠంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పీడీ లక్ష్ మణ్ తెలిపారు. జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన శ్రీహర్షను ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు యువకులు అభినందనలతో ముంచెత్తారు. రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలోకి ఎంపిక కావాలని అభిలషించారు.

# తదియ పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



ఆదివారం శ్రావణ మాసం, శుక్ల పక్షం, నవమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవా లయములో ప్రత్యేక పల్లకి సేవ. ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవి త్రమైన రోజు. ఈ రోజు సూర్య దేవుని ఆరాధించడం వల్ల ఆరో గ్యము, ఆయుష్మానుభవం, విజ యం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్ గౌరవ అధ్యక్షులు: విద్యాసాగర్ లత, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, రాజేష్, ప్రవీణ్, చంద్ర శేఖర్, రజని, గంగాధర్, అశ్విని, యాంసాని సత్యనారయణ, రాజేందర్, శ్రీధర్, కోటగిరి శ్రీనివాస్, అర్చకులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం సెలవు దినం కావడంతో పాటు శ్రావణమాసం కొద్దిరోజుల్లో ముగిస్తుండగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి తరలివచ్చారు. గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాల యాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు చలిగల్ విద్యార్థినీలు ఎంపిక

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్ జిల్లా పరిషత్ పాఠశాల బాలికలు గమ్య గీతికలు ఆదివారం రోజున జగిత్యాల మినీ స్టేడియం లో జరిగిన జిల్లా అండర్ 15 వాలీబాల్ ఎంపిక పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో 18 19తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయ్యారు ఎంపికైన విద్యార్థినీలను పిడి వెంకటలక్ష్మి ్మని ప్రధానోపాధ్యాయులు లతదేవి ఉపాద్యాయులు అభినందించారు.

# కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



కన్న తల్లి, దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు ,పి.సి.హన్మంత రెడ్డి, ఆశోక్ రావు, విఠల్, ఎం.డి.యాకూబ్, రాధ తదితరులు కౌన్సి లింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సి లింగ్ కేంద్రం కు జిల్లాలోని జగిత్యాల రూరల్, రాయికల్, , ధర్మపురి, , కోరుట్ల, మేడిపల్లి, సారంగపూర్ మండలాలకు చెందిన ఆ కొడుకులు, కూతుర్లను, కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయో వృద్ధుల చట్టంపై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పిం చారు. తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ ఛైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష, జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సి లింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

# ధర్మపురి వార్త

# హోరాహోరీగా పద్మశాలి సంఘం ఎన్నికలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించిన పట్టణ సంఘం ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. అధ్యక్షులుగా అంకం భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా చౌటపల్లి తిరుపతి (బట్టల), ఉపాధ్యక్షులుగా గాజెంగి హనుమాన్లు, హోరహోరిగా సాగిన ఎన్నికలలో విజయం సాధించారు. కోశాధికారిగా అంకం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా చౌటపల్లి రఘునన్నద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులచే ఎన్నికల నిర్వహణ కమిటి సభ్యులు ఎనగందుల సుదర్శన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పద్మశాలి మండల అధ్యక్షులు కస్తూరి సత్యం ,చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్, రాపల్లి మాజీ ఎంపీటీసీ కొక్కుల భూమయ్య లు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు . సంఘ అభివృద్ధికి పాటుపడుతూ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి, మాజీ కోశాధికారి అంకం లింబాద్రి, గూడూరి రాజన్న, అంకం రవి, ఎనగందుల సాయికృష్ణ, అనుమల్ల జలందర్, ఎనగందుల శంకర్, జక్కుల శ్రీనివాస్, అంకం గణేష్, అంకం సతీష్, ఎల్లే పవన్, ధర్మపురి మల్లేశం సంఘ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:



శ్రావణమాసం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు, వేదపండితులు ఆదివారం స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రుద్రాభిషేకం నిర్వహించారు. తదుపరి హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# మృతురాల కుటుంబానికి ఆర్థిక సాయం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రం మమత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆదివారం రోజున శాసన సభ్యులు మేడిపల్లి సత్యం వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో కుటుంబాన్ని ఆదుకుంటామని కుటుం బానికి హామీ ఇచ్చారు.

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## లక్ష పుష్పాలతో ఆలయ అలంకరణ

మెట్ పల్లి, ప్రభాతవార్త:



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మెటుపల్లి మండలంలోని పెద్దపూర్ గురుకుల పాఠశాల దగ్గర, చౌలమద్ది గ్రామ శివారులో గల ఇస్కాన్ శ్రీ శ్రీ రాధా గోవర్ధన ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవం శనివారం అర్ధరాత్రి వరకు అద్భుతంగా, అంగరంగ వైభవంగా భక్తుల హరే కృష్ణ నామస్మరణల మధ్య నిర్వహించారు. ఈసందర్భంగా పలు జిల్లాలోని భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉత్తర తెలంగాణా లోని చాలా ప్రాంతాల నుండి చుట్టుప్రక్కల మండల, గ్రామాల నుండి వేలాదిగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. భగవంతుడి దివ్యమైన దర్శనంతో, హరినామ సంకీర్తనలతో మందిరం, మందిర పరిసరాలలో గొప్ప ఆధ్యాత్మిక భావనలో భక్తులు పరవశించి పోయారు. అలాగే భక్తులు మందిరం అంతటా లక్ష పుష్పాలతో అలక రించి, భగవంతుడి గర్భగుడి లో అనేక రకాల పుష్పాలతో, ఆభర ణాలతో శ్రీ శ్రీ రాధా గోవర్ధనధారి ని అద్భుతంగా అలంకరణ చేశారు. కనివిని ఎరగని విధంగా, అద్భు తమైన దర్శనంతో, హరినామ సంకీర్తన లతో భక్తుల అందరూ తన్మయత్వంతో ఈ భౌతిక మాయ లోకాన్ని మరచి ఆధ్యాత్మిక జగత్తు యొక్క దివ్యమైన ఆనంద భావాన్ని పొందారు. మెట్‌పల్లి ఇస్కాన్ ఆలయ నిర్వాహకులు శ్రీమాన్ నరహరి ప్రభుజీ ప్రవచనం అందించగా.. శ్రీ కృష్ణ జన్మ వృత్తాంతం, భగవంతుడి ప్రకటన ఉద్దేశం గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 6 గం ల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, సంకీర్తనలు, అభిషేకం, అష్టమి తిథి, ప్రథమ దివ్య దర్శనం, ప్రథమ దివ్య హారతి అర్ధరాత్రి 12గం ల నుండి నిర్వహిం చారు. భక్తులు భగవంతుడి ప్రత్యేక దివ్య దర్శనం, సంకీర్తనలతో, ఆనందంగా హరే కృష్ణ నామస్మరణతో నృత్యాలు చేస్తూ గొప్ప ఆనందం పొందారు. కార్యక్రమ అనంతరం భక్తులకు దివ్య ప్రసాద వితరణ చేపట్టారు. ఇస్కాన్ ఆలయంలో ఫౌండర్ ఆచార్య శ్రీల ప్రభుపాదుల వారి ఆవిర్భావ మహోత్సవం, శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నందోత్సవము కార్యక్రమం చేపట్టగా.. హరే కృష్ణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం రోజున పలు రూరల్ గ్రామాలలో అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో పాల్గొన్నారు జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బోగ సత్తెమ్మ కొడిపల్లి నర్సమ్మ జంగా సుజాత కు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు గుట్రాజ్ పల్లిలో కొడికేల సుజాత ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సంఘం పల్లి సోమన్ పల్లి అనంతారం గుట్రాజ్ పల్లి తిమ్మాపూర్ ధర్మారం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 82 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ధర్మారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 17 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను వంటగది మరుగు దొడ్లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందిస్తున్నామని అన్నారుఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు రూ.5 లక్షల వరకు అందించే ఆర్థిక సహాయం నాలుగు విడతల్లో ప్రభుత్వం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేస్తామని అన్నారు ఇంటి నిర్మాణం స్థలం కలిగి ఉన్న కుటుంబాలకు మొదటి విడతలో అందజేస్తామని ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచేస్తామని ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయని ఇందిరమ్మ ఇండ్ల మౌలిక సదుపాయాలు మెటీరియల్స్ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెందుతుందని పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ ప్రమోషన్ల పచ్చజెండా ఊపడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం పరిచయం చేసి బోధన చేయటం జరిగిందని అన్నారు నేషనల్ హై వే పరిధిలో ఉన్న అనంతారం బ్రిడ్జి విషయం లో ఎంపీ అరవింద్ దృష్టికి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో డీఈవో రాములు నాయక్, ఎమ్మార్వో అరుణ్ ఎంపీడీవో రమాదేవి ఎంఈఓ గాయత్రి ఏఈ రాజ మల్లయ్య సీనియర్ నాయకులు ముస్కు ఎల్లారెడ్డి మహేశ్వర్ రావు బాలముకుందం నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ మాజీ సర్పంచులు మల్లవ్వమల్లయ్య అంజన్న లక్ష్మణ్ మాజీ ఎంపిటిసి గిద్ద శంకర్ రాజేశ్వర్ రెడ్డి ప్రకాష్ చిర్రా నరేష్ శ్రీను సురేందర్ మహేష్ భూమన్న సత్యనారాణ గంగరాజం సురేష్ మోహన్ రెడ్డి రంజిత్ రాజేందర్ రాజేష్ ధనేశ్వర్ రావు సాగర్ గ్రామ మండల నాయకులు గ్రామ కార్యదర్శులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

### మాజీ ఎంపిటిసి కుంటయ్య

# కూతురి వివాహానికి కేటీఆర్

-నూతన దంపతులకు ఆశీర్వాదం

-అన్న తానై నిలిచిన కేటీఆర్

-కుంటయ్య కుటుంబానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నేత కర్కబోయిన కుంటయ్య కూతురు లక్షిత (భార్గవి) వివాహానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రం లోని తెలంగాణ భవన్ లో వివాహం జరుగగా, కేటీఆర్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ క్రమంలో కుంట య్య కుటుంబానికి కేటీఆర్ అండగా ఉంటానని, ఇద్దరు కూతుర్ల వివాహాలు చేపిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇచ్చిన హామీ మేరకు చిన్న కూతురుకు రూ.3 లక్షలు అందజేశారు. కుంటయ్య ఆత్మహత్య చేసుకోక ముందే పెద్ద కూతురు వివాహం నిశ్చయమైంది. ఈ క్రమంలో ఆదివారం పెద్ద కూతురు భార్గవి వివాహం తెలంగాణ భవన్లో ఘనంగా జరిగింది. వివాహానికి హాజరై నూతన దంపతులను ఆయన ఆశీర్వదించారు. కూతురు వివాహానికి ఇచ్చిన మాట ప్రకారం ఆదుకున్న కేటీఆర్ కు కుంటయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం రుణపడి ఉంటామని వెల్లడించారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి కేటీఆర్ తో పాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, బిఆర్ఎస్ నాయకురాలు తుల ఉమ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, బిఆర్ఎస్ నాయకులు మిరల భాస్కర్ యాదవ్, జక్కుల నాగరాజు, గోట్ల అయిలయ్య, టిఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మోతె మహేష్, వేణు గోపాలరావు, శ్రీనివాస్, ఆత్మకూరి చంటి, కొత్త సంతోష్, పలు వురు నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా పాలన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగుతుందని రామగుండం ఎమ్మెల్యే అన్నారు. గోదావరిఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రామగుండం కార్పొరేషన్‌కు చెందిన 111 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.1,11,12,876 విలువజేసే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. అదేవిధంగా 4687 కొత్త తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్‌లో ఇప్పటి వరకు 7.56 కోట్ల విలువజేసే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ కూడా పేద కుటుంబం లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగు తున్నట్లు తెలిపారు. అంతర్గం మండలంలో 2కోట్లతో, పాలకుర్తి మండ లంలో 2 కోట్లతో మహిళా భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నగరానికి అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నామని, అదేవిధంగా ప్రతి నిరుపేద కుటుంబాన్ని గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీ, గ్రెటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని కోరారు. రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ తీసుకో వస్తున్నామని, అదేవిధంగా సింగరేణి 25 కోట్లతో నిధులతో క్వార్టర్స్ ఏరియాలో రూట్స్, డ్రైనేజీలు వేస్తున్నామని తెలిపారు.

### ప్రజా ప్రభుత్వం నెరవేరుతున్న

# పేదల సొంతింటి కల

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:





పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని బాలానగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల కడప పూజను ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై కడప పూజలో పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చీర సారెను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యజ్ఞంలా నిర్వహిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని మోసం చేసిందన్నారు. వేములవాడ నియోజక వర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణంలో, గ్రామాల్లో పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగు తున్నాయని తెలిపారు. తెలంగాణ దేశానికి ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు.